



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం 18 జులై 2025
పేజీలు 8




## ప్రజారోగ్యం కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం

**కనిగిరిలో అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఉగ్రతో కలిసి పాల్గొన్న మంత్రి ఆనం**

8 లో...

## చీరాల మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా పొత్తూరి సుబ్బయ్య



8 లో...







గత ఏడాది డిసెంబర్ 7న మెగా పిటిఎం బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో అత్యంత ఘనంగా నిర్వహించిన సంగంతి విధితమే. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి పాఠశాల సమస్యలు తీసుకొచ్చారు. అదే వేదికపై నుంచి ఏడాదిలోగా అన్ని వసతులు కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. బాపట్ల మున్సిపల్ హైస్కూలులో 24 గదులు, డైనింగ్ హాలు, ల్యాబ్స్‌తో కూడిన మౌలిక వసతుల కల్పన యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేసిన కృషిలో భాగమైన అందరినీ అభినందిస్తున్నాను. మేము ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. మంచి ఫలితాలు సాధించి బాపట్ల మున్సిపల్ హైస్కూలు పేరు నిలబెట్టాలని విద్యార్థులు, ఉపాధ్యాయులను కోరుతున్నాను. **- నారా లోకేష్, విద్యా, ఐటి శాఖల మంత్రి**

# దటీజ్ ఎమ్మెల్యే దామచర్ల

- వినూత్న ఆలోచనల డిజేకు జేజేలు
- ఒంగోలులో 'డిజేఆర్ ప్రజావాణి' బాక్సుల ఏర్పాటుకు శ్రీకారం
- ప్రజలు ఫిర్యాదులను బాక్సుల్లో వేసేలా సౌకర్యం
- 48 గంటల్లో పరిష్కార మార్గం చూపేలా కసరత్తు
- నగరంలో మూడు ప్రధాన కూడళ్లలో బాక్సులు ఏర్పాటు
- ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఫిర్యాదు మీది... పరిష్కారం మాది... అంటూ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వినూత్న ఆలోచనకు నగర ప్రజలు జేజేలు కొడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నగరంలో 'డిజేఆర్ ప్రజావాణి బాక్సులు' ఏర్పాటు చేయడంపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు వారి ప్రతి సమస్యను చెప్పుకునేందుకు వీలుగా పోస్ట్‌బాక్స్‌ల తరహాలో ఒంగోలులోని ప్రధాన కూడళ్లలో ప్రజావాణి బాక్స్‌లను ఏర్పాటు చేశారు. ఆయా బాక్సులను గురువారం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ ఇంటింటికి 'సుపరిపాలనలో తొలిఅడుగు' పేరుతో ఒంగోలు నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు ప్రజల నుంచి వివిధ రకాల ఫిర్యాదులు అందుతున్నాయి. కొంతమంది బాధితులు తమ సమస్యలను నలుగురిలో చెప్పలేక పోతున్నట్టు గుర్తించారు. కూటమి

మిగతా 6లో

## ఆధునిక సాంకేతికతతో రైతులకు అధిక ఆదాయం

మొట్టమొదటిసారిగా పొగాకును కొనుగోలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

అధునాతన వ్యవసాయ పరికరాలను వినియోగించుకోవాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



5 లో...



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం తొలి అడుగు: ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందించాలనే లక్ష్యంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. గురువారం బాపట్ల పట్టణంలోని 18వ వార్డులో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు.



ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,వార్డు ప్రెసిడెంట్ చేజర్ల సతీష్, యూనిట్ ఇన్ ఛార్జ్ బూర్లె రామ సుబ్బారావు , బూత్ ఇన్ ఛార్జ్, వార్డు కమిటీ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా గాదె జన్మదిన వేడుకలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని వైయస్ఆర్ ఐలాండ్ సెంటర్ లో రాష్ట్ర కార్యదర్శి, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన రెడ్డి జన్మదిన వేడుకలు గాదె యువసేన, అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపాసులు పేల్చి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. గోవతోటి విజయ్, కర్లపాలెం మాజీ జడ్పిటిసి మరుప్రోలు శివారెడ్డి, కుంచల వీరరాఘవరెడ్డి, దేగల రవి రెడ్డి,అలవల అశోక్ రెడ్డి, పులుగు గోపిరెడ్డి, గోవతోటి అజయ్,దోమ శ్రీనివాసు రెడ్డి, చేబ్రోలు రవికుమార్, దేగల దుర్గారెడ్డి,పులి దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అధ్యక్షుడిగా ధనుంజయరావు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంగుపాలెం కోడూరు గ్రామంలో గురువారం మండల పార్టీ అధ్యక్షులు ఉయ్యూరు లీల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సంగుపాలెం కోడూరు గ్రామ పార్టీ అధ్యక్షులుగా పారె ధనుంజయరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పారె ధనుంజయ రావు బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ సభ్యులకు కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ షేక్ బాజీ, వైఎస్ఆర్సిపి ఎస్ సి ఎల్ బాపట్ల జిల్లా అధ్యక్షులు బదుగు ప్రకాష్, వైఎస్ఆర్సిపి మండల యూత్ ప్రెసిడెంట్ షేక్ మౌలాలి, చందోలు సర్పంచ్ మునీర్, సంగుపాలెం కోడూరు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే పి4 లక్ష్యం: ఎంపిడివో




బాపట్ల, మేజర్‌న్యూస్: పేదరిక నిర్మూలన పి 4 యొక్క ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో బి.బాబురావు అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన పి4 మార్గదర్శకుల యొక్క సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న ఈ పథకానికి ప్రజల భాగస్వామ్యం ప్రధానమని పబ్లిక్, ప్రైవేట్ రంగానికి సంబంధించిన సంస్థలు, వ్యక్తులు ఈ పథకంలో క్రియాశీలక పాత్ర పోషించాలని చెప్పారు. మన రాష్ట్రంలో నూటికి 20 మంది పేద ప్రజలు నివసిస్తున్నారని వారిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు వారికి ఆర్థిక సహాయంతో పాటు వారికి అన్ని రకాలుగా సలహాలు సూచన లిస్తూ ప్రోత్సాహం అందించడమే మార్గదర్శకులు యొక్క లక్ష్యమని తెలియజేశారు. డిప్యూటీ ఎంపీడీవో జి.రామకృష్ణ, పరిపాలన అధికారి చక్రధర్ మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన మార్గదర్శకులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓలేరులో పిడుగుపాటుకు వృద్ధుడి మృతి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఓలేరు పంచాయితీ శివారు గ్రామమైన వెంకటరాజు నగర్ కు చెందిన గుంటూరు లూదు మరియన్న(69) పిడుగుపాటుకు మృతి చెందాడు.సేకరించిన వివరాల ప్రకారం కురిసిన భారీ వర్షం నేపథ్యంలో ఉరుములు మెరుపులు,పిడుగులతో భారీ వర్షం కురిసింది లోదు మరి అన్న వర్షానికి తడవకుండా దగ్గరలో నున్న వేపచెట్టు కిందకు వెళ్లి తలదాచుకున్నాడు.అదే సమయంలో పిడుగు చెట్టుపై పడి చెట్టు కింద ఉన్న మరి యన్న అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ విషయాన్ని స్థానిక పెద్దలు స్థానిక వీఆర్వో కు,భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావుకు తెలియపరిచారు.

## టౌన్ హాల్ ది ఘన చరిత్ర


బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అనాదిగా ఎన్నో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు బాపట్ల టౌన్ హాల్ పట్టుగొమ్మగా నిలిచిందని బాపట్ల ఆర్ డి వో పి గ్లోరియా అన్నారు. టౌన్ హాల్ 120వ వార్షికోత్సవ కార్యక్రమం లో గురువారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, అక్కడి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, నాటి టౌన్ హాల్ వ్యవస్థాపకులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజల స్వరాష్ట్రవాంఛ కు టౌన్ హాల్ ముత్యాల పందిరి వేసింది. ఎందరో జాతీయ నాయకుల ప్రసంగాలకు సాక్షిభూతంగా నిలిచింది. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టింది. 1913 లో ప్రథమాంధ్ర మహా సభ ఇక్కడే జరిగింది. ఇలా టౌన్ హాల్ ఆంధ్రోద్యమానికి పురుడు పోసింది. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు బీజం వేసింది. టౌన్



హాల్ కు 1905 జూలై 17న అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ బ్రూడీ ప్రారంభోత్సవం చేశారు. టౌన్ హాల్ ది 12 దశాబ్దాల చరిత్ర. ఇది ఎందరో కవులు, కళాకారులకు ఆలంబనగా నిలిచింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఏ వి రమణారావు, రచయిత మల్లికార్జున, ఖాజీ పాలెం డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ కృష్ణంరాజు, అధ్యాపకులు డాక్టర్ అబ్దుల్ కలాం, రత్నేశ్వర రావు, మల్లేశ్వరి, సుశీలావతి, వెంకట లక్ష్మమ్మ పద్మజ, విద్యార్థులు,న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్‌లో అవకతవకలను బహిర్గతం చేయాలి

నగరం, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో చోటుచేసికొన్న అవకతవకలను బహిర్గతం చేయాలని మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య సూచించారు. గురువారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ కార్యాలయం వద్ద సంఘ నూతన అధ్యక్షులుగా చింతల సుబ్బారావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన్ని పలువురు అభినందించారు. కూటమి ప్రభుత్వ నేతలు అభినందించారు. మాజీ ఎంపీపీ వీరయ్య మాట్లాడుతూ గత పాలన కాలంలో సంఘంలో ఎన్నో కుంభకోణాలు చేసి పాలకుల జేబులు నింపుకున్నారని, సంఘంలోని రైతుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సంగం డెయిరీ డైరెక్టర్ నర్రా వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి పథంలో నడుస్తున్న నగరం పీఏసీఎస్‌ను నష్టాలపాలుచేసిన ఘనత వైసీపీ పాలకులదేనన్నారు. సంఘంలో జరిగిన లావాదేవీలు బయటికి తీసి మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు గైకొంటామని హెచ్చరించారు. నూతనంగా సొసైటీ బాధ్యతలు చేపట్టిన సుబ్బారావు మాట్లాడుతూ రైతులకు



అందుబాటులో వుంటూ అవసరమైన రుణాలు, ఎరువులు సకాలంలో అందేలా కృషిచేసి, పార్టీకి మంచి పేరు తెస్తాన న్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి కూటమి ప్రభుత్వానికి వన్నె తెస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా సొసైటీ బాధ్య తలు చేపట్టిన చింతల సుబ్బారావు దంపతులను పలువురు ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో జనసేన నాయకుడు మత్తి భాస్కరరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సురేష్, జడ్పిటీసీ సభ్యురాలు నాగమణి, డైరెక్టర్లు పమిడిపాముల వీరయ్య, తొల్పూరి నాగరాజు, లుక్కా గుడారం కయ్య, అబ్దుల్ మునాఫ్, బెల్లంవారిపాలెం సర్పంచ్ శివరాం, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏ పీరుసాహెబ్ భౌతికకాయానికి నివాళులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్ తండ్రి, వి.బైలు గ్రామరెవెన్యూ సహాయకుడు పఠాన్ పీరుసాహెబ్ బుధవారం అకాలమరణం చెందడంతో గురువారం పలువురు నాయకులు, అభిమానులు వి.బైలు గ్రామంలో పీరుసాహెబ్ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్నివర్గాల ప్రజలకు విఆర్ఏగా సేవలు అందిస్తూ గ్రామస్తుల అభిమానాన్ని పొందిన పీరుసాహెబ్ అకాల మరణం బాధాకరమని పలువురు నాయకులు అభిమానులు పీరుసాహెబ్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్



సభ్యుడు పఠాన్ మహబూబ్, వైసిపి టియుసి జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్య, నల్లి నరసింహులు, భువనగిరి వెంకటయ్య, బత్తుల శ్రీనివాసులు, షేక్ గౌస్, పలువురు నాయకులు అభిమానులు ఉన్నారు.



## పెరిగిన బండ్లమ్మ హుండీ ఆదాయం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో గల శ్రీ బగళాముఖీ అమ్మవారి ఆలయంలో గల 5 హుండీలను దేవాదాయ శాఖ రెవెన్యూ పోలీస్ అధికారులు,ఆలయ పూజారులు భక్త బృందముల సమక్షంలో ఉదయం 11 గంటలకు లెక్కింపు ప్రారంభం చేయగా 5 హుండీలలో కలిపి మొత్తం రూ.6,09,886/- ఆదాయం లభించినట్లుగా ఈవో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ సి ఎం గోపి, చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ శివశంకరరావు, శ్రీనివాసరావులు హెచ్డిఎఫ్సి బ్యాంకు పొన్నూరు మేనేజర్ నాగరాజు, వారి సిబ్బంది, రేపల్లె, చందోలు, భవనం వారి పాలెం గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## హిందూ ధర్మం సనాతనమైనది

**దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి**



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం ఆళ్ళమూడి గ్రామంలోధార్మిక సమితి సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మం ప్రపంచంలో మిగతా అన్ని ధర్మాల కన్నా సనాతనమైనదని నిత్య నూతనమైనదని అలాంటి తల్లి లాంటి హిందూ ధర్మాన్ని వదిలి పరమతానికి మన హిందువులు వెళ్లకూడదని తెలియజేశారు. హిందూ ధర్మ రక్షణ గ్రామ ధార్మిక సమితి వహించాలని ప్రతి నెల గ్రామ ధార్మిక సమితి సమావేశాలు నిర్వహిస్తూ ప్రతి పౌర్ణమికి సామూహిక హారతులు సత్సంగ కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ ధర్మ రక్షణకు గ్రామ ధార్మిక సమితి కృషి చేయాలని తెలియజేశారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు అందరూ ఆ విషయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి మతమార్పిడులు జరగకుండా చూస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు, సమరసత సేవా ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,రేపల్లె ఖండ్ కన్వీనర్ క్రాప రవికుమార్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ,గ్రామ ధార్మిక సమితి కన్వీనర్ యేపూరి సోమేశ్వరరావు,రాజులపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా తరగతులు ప్రారంభం



కందుకూరు, మేజర్ న్యూస్: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం తరగతులు గురువారం పూజా కార్యక్రమాల నడుమ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవికుమార్, డిప్లొమా ప్రిన్సిపాల్ వరపర్ల హరి బాబు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "డిప్లొమా విద్యతో విద్యార్థులు తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో నైపుణ్యాలను కలిగి ఉద్యోగ అవకాశాలను పొందగలుగుతారు. ప్రాక్టికల్ నైపుణ్యాలకు మా కళాశాలలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పరిశ్రమలతో అనుబంధంతో విద్యార్థులకు ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నాం" అని తెలిపారు. అలాగే, ఈ ఏడాది 100 శాతం అడ్మిషన్లతో మా కళాశాలను విశ్వసించి తమ పిల్లలను అప్పగించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. డా. చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ, "ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల నాణ్యమైన బోధనతో విద్యార్థులను పరిశ్రమలకు తగినవారిగా తీర్చిదిద్దుతోంది. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ శిక్షణతో విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తున్నాం" అని పేర్కొన్నారు. వరపర్ల హరి బాబు మాట్లాడుతూ, "డిప్లొమా అనేది కేవలం సాధారణ కోర్సు కాదు. జీవితానికి దారి చూపించే శిక్షణా మార్గం. విద్యార్థులు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడెమిక్ ఇన్‌ఛార్జ్ షేక్ నాగుల మీరావలి, ఏవో దాసరి కొండల రావు, విభాగాధిపతులైన డా. కె. పావని, డా. షేక్ సురియా, డా. కె. సుబ్బా రెడ్డి, డా. గద్దె సురేష్, డా. కె. సింగయ్య, డా. రాఘవ శర్మ, డా. మీరా షరీఫ్ షేక్, డా. మోహన రావు, మాలకొండ రాయుడు మరియు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరికి భోజన విందు ఏర్పాటు చేశారు.

## కుప్పలుగా పేరుకుపోతున్న చెత్త

### గ్రామపంచాయతీ నిర్లక్ష్యం వల్ల దుర్వాసన



బల్లికురవ, మేజర్‌న్యూస్: స్థానిక బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న షాపులు వద్ద చెత్త కుప్పలుగా పేరుకుపోతున్నా, వాటి వల్ల ప్రజలకు తీవ్ర దుర్వాసన వ్యాపిస్తున్నా, సంబంధిత గ్రామ పంచాయతీ ఈ సమస్యను పట్టించుకోవడం లేదు. రోజుల తరబడి చెత్తను తొలగించకపోవడం వల్ల పరిసరాల్లో ఉండే చిరువ్యాపారులు అసౌకర్యానికి లోనవుతున్నారు. ప్రజలు పలుమార్లు పంచాయతీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసు కోలేదు. దీంతో దోమలు, జంతువుల సంచారం పెరిగి, రోగాలు వ్యాపించే భయంతో ప్రజలు ఉండ లేని స్థితిలో ఉన్నారు. అధికారులు వెంటనే స్పం దించి చెత్తను తొలగించాలని కోరు కుంటున్నారు.

## ఏల్చూరులో పిడుగుపాటుకు మహిళ మృతి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామంలో గురువారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో ఏల్చూరు నుండి సజ్జాపురం వెళ్లే రహదారిలో పొలంలో పశువులు మేపుకుంటున్న ఏల్చూరు గ్రామానికి చెందిన అబ్బల గిరి పద్మ పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందింది ఆమెతో పాటు మరో మహిళకు గాయాలు కాగా నరసరావుపేట ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## మైనార్టీల సంక్షేమం నరేంద్ర మోడీ ప్రభుత్వంలోనే సాధ్యం

పొదిలి,మేజర్‌న్యూస్: ముస్లిం మైనార్టీల సంక్షేమం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంలోనే సాధ్యమని బిజెపి జిల్లా కో కన్వీనర్ సయ్యద్ ఖాదర్ బాష పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం పట్టణంలోని ఐదు, ఆరు వార్డులలో వారు ఇంటింటికి తిరిగి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాలు అందించి ప్రజలకు వివరించారు.

# పురమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## మునిసిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసేందుకు పురమిత్ర యాప్‌ను ప్రవేశ పెట్టిందని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని ఎం.ఎన్.ఎం కాలేజిలో పురమిత్ర యాప్ గురించి గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి పన్ను,నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్సు, ఖాళీ స్థలము పన్ను, చెల్లింపులు, ఫిర్యాదులు తదితర 150 రకాల పౌర సేవలను ఈ యాప్ ద్వారా ఒకేచోట పొందవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలు సులభంగా సేవలను పొందవచ్చన్నారు. ఈ యాప్ సమయాన్ని వృధా చేయడమే కాకుండా ఖర్చును కూడా తగ్గిస్తుందని తెలిపారు. విద్యార్థులందరూ పురమిత్ర యాప్ గురించి తల్లిదండ్రులకు, సహచరులకు ఆవగాహణ కల్పించాలన్నారు. పురమిత్ర యాప్‌ను డౌన్ లోడ్ చేసి సేవలను ఉచితంగా పొందేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్, సచివాలయ సిబ్బంది, ప్రిన్సిపల్ ముజీబ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సంక్షిప్త సవరణపై శిక్షణ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఎలక్టోరల్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 కొరకు బిఎల్‌ఓలు తప్పనిసరిగా వారి పరిధిలోని ఇంటింటి గృహ సందర్శన చేసి సర్వే బాధ్యతగా చేపట్టాలని ఓటర్ల జాబితాను పరిశీలించి ఓటర్ల జాబితా చేర్పులు, మార్పులు, సవరణ వివరాలను అప్డేట్ చేసి ధృవీకరణ చేయాలని, ఫోటో అస్పష్టంగా ఉన్న వాటిని సరి చేసుకోవాల్సి ఉంటుందని మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు బిఎల్‌ఓలకు అవగాహన కల్పించారు. గురువారం మండల పరిషత్ కార్యలయ సమావేశ మందిరంలో తహసీల్దార్ జె.ప్రభాకర రావు అధ్యక్షతన జరిగిన బిఎల్‌ఓల శిక్షణ కార్యక్రమంలో ఇడిటి ఎమ్.మాధవీలత పాల్గొని బిఎల్‌ఓలకు త్వరలో నిర్వహించే ప్రత్యేక సంక్షిప్త సవరణపై అవగాహన, శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అబ్సెంటీ ఓటర్, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా చేర్చుటకు, తొలగింపుకు, షిఫ్టింగ్, చిరునామా మార్పు వంటి వాటి కొరకు సంబంధిత ఫారం మేరకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బిఎల్‌ఓలకు శిక్షణపై సమర్థిత పరిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె.ప్రభాకర రావు, ఇడిటి ఎమ్.మాధవీలత, ఎఎస్‌ఓ శ్రీమన్నారాయణ, బిఎల్‌ఓలు, ఆపరేటర్లు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై బిఎల్‌ఓలకు శిక్షణ



పొదిలి, మేజర్‌న్యూస్: ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, మార్కాపురం సబ్ కలెక్టర్, తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ, హౌస్ టు హౌస్ వెరిఫికేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షాజీదా, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రభావతి, ట్రైనర్ బాల వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## సచివాలయానికి నెట్ బాగ్స్ బహుకరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని సచివాలయంలో నెట్ లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని తెలుసుకొని స్థానిక సచివాలయం కార్యదర్శి సంధ్యకి కసునూరి కాశమ్మ చారిటబుల్ ట్రస్ట్ (కేకే) అధినేత కసునూరి మౌలాలి నెట్ బాక్స్ ఇవ్వటం జరిగినది. ఇంత కాలం నెట్ బాక్స్ లేక మండల నివాసులు సదరు సర్టిఫికెట్ల కోసం నిరంతరం ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఇబ్బందులను గుర్తించి కేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో నెట్ బాగ్స్ ఇవ్వటం చాలా సంతోషకరమని కేకే ట్రస్ట్ యాజమాన్యానికి ఆ ట్రస్ట్ వ్యవస్థాపకులు కసునూరి మౌలాలికి వెలిగండ్ల సచివాల పరిధిలో ఉన్న గ్రామ ప్రజలందరూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న కదిరి పార్థసారథి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం స్వామివారి ఆరాధన మహోత్సవం సందర్భంగా గురువారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కదిరిపార్థసారథిని వేదపండితులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి వెంట విద్యాసంస్థల సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## భద్రయ్య మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి



చిన్నగంజాం,మేజర్‌న్యూస్: మండలంలోని మోటుపల్లి రుద్రమాంబపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు భద్రయ్య మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం సానుభూతి తెలిపారు. నిబద్ధత కలిగిన మంచి నాయకున్ని కోల్పోయామన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేసిన భద్రయ్య లేనిలోటు పూడ్చలేనిదన్నారు. తెలుగుదేశం పార్టీ ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు. భద్రయ్య మృతి చాలా విచారకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.

## కంప్యూటర్ పరికరాలు అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు కలెక్టరేట్‌లోని బంగారు బాల్యం జిల్లా వనరుల కేంద్రంలో వల్నరబుల్ చిల్డ్రన్ వివరాలు మండలాల వారీగా, సచివాలయాల వారీగా, కేటగిరి వారీగా కంప్యూటరీకరించుటకు ఒంగోలు మైన్స్, జియాలజీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ సంబంధిత కంప్యూటర్ పరికరాలను అందజేశారు. 4 కంప్యూటర్లు, 4 ప్రింటర్లు, 1 స్కానర్‌ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చేతుల మీదుగా గురువారం బంగారు బాల్యం జిల్లా నోడల్ అధికారి వి. గిరిధర శర్మ, డిఆర్‌సి సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా డిఆర్‌సి సభ్యులు వీరికి కృత్ఞతలు తెలియచేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: గొట్టిపాటి లక్ష్మి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం నిత్య శ్రామికుడు వలె రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో గురువారం జరిగిన ప్రజాదర్బార్‌లో ప్రజలనుండి డాక్టర్ లక్ష్మీ మండల అధికారులతో కలిసి వినతులను అందు కున్నారు. ఈ సందర్బంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం నిరంతరం పడుతున్న కృషి చూస్తున్నామని, అదే స్ఫూర్తితో కూటమి పాలనలో ప్రజలకు మేలు జరిగే విధంగా అధికార యంత్రాంగం అప్రమత్తతతో ప్రజల సమస్యల పట్ల సానుకూలతంగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు భూ వివాదాలు భూముల సర్వేలలో జాప్యం లేకుండా చూడడం పాస్ బుక్‌లో పంపిణీ పొలాల ఆన్లైన్‌లో ఎక్కిం చడం సర్టిఫికెట్ల జారీ విద్యుత్ సమస్యలు ఇలా ప్రజల సమస్యల పట్ల అధికారులు రెవిన్యూ సిబ్బంది మండల సిబ్బంది శ్రద్ధ చూపాలని కోరారు. చిన్న సమస్యల కోసం ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పొద్దని తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించాలని అధికారులు ప్రజల పట్ల వినయభావనతో మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో కూడా ప్రజల సమస్యల పట్ల సానుకూలత అవసరమన్నారు. మిగిలిన సమస్యలు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి అధికారులు ప్రజల హృదయాలను గెలవాలన్నారు. అనంతరం ముండ్లమూరు మండలంలోని 8 మంది అర్హులు కు 3,26,281 రూపా యలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంతో సుపరిపాలన: గొట్టిపాటి లక్ష్మి









ముండ్లమూరు మేజర్ న్యూస్. సుపరిపాలనలో తెలుగు తొలి అడుగు వేస్తున్నా నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నా రు.ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం ముండ్లమూరు మండలంలోని వేముల గ్రామంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలన ప్రజల అవసరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్బంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆశించిన విధంగా సంక్షేమ అభివృద్ధి ప్రతి ఇంటికి చేరాలని ప్రతి ఇంట్లో సంతోషం కనిపించాలన్న లక్ష్యం తెలుసుకునేందుకే మీ గడపకు ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చాము. మమ్మల్ని ఆశీర్వదించండి కూటమి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం లోటుపాట్లను తెలియజేయాలని కోరారు. మన ప్రజా ప్రభుత్వంలో ప్రజల బాగోగులు ప్రజల అభివృద్ధి ధ్యేయంగా మనం ముందుకు వెళుతున్నాం. అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో ఏడాది కాలంలో గత ఐదేళ్ల వైసిపి నిర్లక్ష్యంగా వదిలేసిన అనేక ప్రభుత్వ కార్యక్రమాలను 100 కోట్ల వ్యయంతో తిరిగి చేపట్టగలిగాం ముఖ్యంగా గ్రామాలలో రోడ్లు మౌలిక సదుపాయాల కల్పన తాగునీరు, సాగునీరు, విద్యా, వైద్యం, ఉపాధి లక్ష్యంగా ముందుకు వెళుతున్న ప్రతి గ్రామంలో ప్రజల సంతోషాన్ని కోరుతూ ప్రభుత్వ ఫలాలు అందరికీ అందాల అన్న సంకల్పంతో ప్రజాసేవకులుగా మీ ముందుకు వచ్చాం. మమ్మల్ని ఆశీర్వదించండి, అభిమానిం చండి కూటమి ఏడాది పాలనను దీవించండి కులమతాల కతీతంగా రాగద్వేశాలకు అతీతంగా అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళదాం అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరించాలని డాక్టర్ లక్ష్మీ కోరారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షు లు సోమేపల్లి శ్రీను, గ్రామ సర్పంచ్ గజ్జల సుబ్బారెడ్డి, శ్రీమతి ఆదెమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు మా దిరెడ్డి కాశి రెడ్డి, , మండలం లోని క్లస్టర్లు, యూనిట్, బూ త్ ఇంచా ర్జిలు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీని యర్ నాయకు లు, మహిళలు, వేముల గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండలం పెదపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి నూతనంగా నియమితులైన చైర్మన్ కొసరాజు దేవ్ కుమార్ కు అలాగే డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన తెనాలి వీరయ్య, జూటూరి తిరుపతిరావు కు హృదయపూర్వక అభినంద నలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు మరియు వేమూ రు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు.కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్మృతిలో చిరస్థాయిగా పచ్చ చిన్నపేరయ్య



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి జీవితాంతం సేవలందించిన సీనియర్ నేత స్వర్గీయ పచ్చ చిన్న పేరయ్య స్మృతి కార్యక్రమం గురువారం పట్టణంలోని శ్రీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కని గిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యే కంగా హాజరై పచ్చ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ పచ్చ చిన్న పేరయ్య తెలుగుదేశం పార్టీకి ధారాశుద్ధి నేత ఆయన జీవితం నిస్వార్థంగా పార్టీ అభివృద్ధికి అంకితమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఇరిగినేని రవి, దారపనేని సుబ్బా రావు, పువ్వాడి వెంకటే శ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ముప్పాళ్ల గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో దామచర్ల సత్య



పొన్నలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వంద నం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం సకాలంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీసి వారి సమస్యలు అడి గి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటింటికి వెళ్లి కూటమి పాలన వివరించాలి: ఎమ్మెల్యే బిఎన్





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు నమోదు మీద మండల పార్టీ అధ్యక్షులు, సెక్రటరీలు, క్లస్టర్ ఇం చార్జిలు క్లస్టర్ కో కన్వీనర్లతో శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి బూత్‌లలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి వివరించి పై టిడిపి యాప్ లో డీటెయిల్స్‌ను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీని వాసరావు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు, మండల సెక్రటరీలు, క్లస్టర్ ఇంచార్జిలు, క్లస్టర్ కో కన్వీనర్‌లు పాల్గొన్నారు.

**మాచవరంలో 'సుపరిపాలన తొలి అడుగు'లో ఎమ్మెల్యే బిఎన్**

మండలంలోని బి.మాచవరం గ్రామంలో సూపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇం టికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రజలకు అందిస్తూ వారి సమస్యలను శాసనస భ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు.

## బుల్లియ్యను అభినందించిన ఎమ్మెల్యే వేగేశన



కర్లపాలెం,మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం చింతాయపాలెం కో ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ గా నియమింపబడిన ఎం.బుల్లియ్య శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజును మర్యాదపూర్వకంగా కలిసి సొసైటీ అధ్యక్షులు నియమించినదుకు ధన్యవాదాలు తెలిపారు. బుల్లియ్యను శాసనసభ్యులు నరేంద్రవర్మరాజు అభినందించారు.ఈ కార్యక్రమంలో కుంచాల శివనాగిరెడ్డి,శంకర్,మీరావలి, దామర్ల సురేష్,రావి రాంబాబు రెడ్డి,శవనం శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, మల్లారపు వీరయ్య,నక్కల శేషాద్రి, బోయిన వెంకటస్వామి,జోగి సురేష్,మద్దిబోయిన శేషయ్య,మునిపల్లి చిన్న,సమ్మెట నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి– ప్రజా సంక్షేమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. 'సుపరి పాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు ఎమ్మెల్యే 'ముత్తుముల అశోక్ రెడ్డి' రాచర్ల మండలంలోని చిన్నగానిపల్లె, కాల్వపల్లె గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి



వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తొలి ఏడాదిలో ఇచ్చిన హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అం తమంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేశామన్నారు. కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, స్థానిక నాయకులు కరిపిరెడ్డి శివారెడ్డి, రమణ, సు బ్బా రాయుడు, రామిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.







# ఆధునిక సాంకేతికతో రైతులకు అధిక ఆదాయం

## మొట్టమొదటిసారిగా పొగాకును కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం

## రైతులు అధునాతన వ్యవసాయ పరికరాలను వినియోగించుకోవాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు ఆధునిక సాంకేతికత మందిపుకొని వ్యవసాయంలో అధిక లాభాలు పొందాలని రైతులు కోసం రైతుల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో గురువారం రైతులకు సబ్సిడీ ద్వారా మండలంలోని వేంపాడు, శంకరాపురం, దర్శి మండలం పోతకమూరు గ్రామాల రైతులకు డ్రోన్లను వ్యవసాయ అధికారులు దర్శి ఎఓ అనురాధ, ముండ్లమూరు ఎఓ తిరుమల రావు కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే రైతులకు అధునాతన యంత్ర పరికరాలను సబ్సిడీపై అందిస్తూ రైతులకు పంట ద్వారా అధిక లాభాలు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతుల అభ్యున్నతి కోసం సబ్సిడీపై ఇస్తున్న డ్రోన్లు, ట్రాక్టర్లు ప్రోక్లైన్లు వరి కోత మిషన్లు రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రైతులకు ఉచితంగా కందుల విత్తనాలను పంపిణీ చేశారు.

## రాష్ట్ర మంత్రి ఆనంను కలసిన సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని సి.ఎస్.పురం సొసైటీ అధ్యక్షుడుగా నియమితులైన చెరుకుపల్లె వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మంత్రి కనిగిరి పర్యటన సందర్భంగా భైరవకోన దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజుతో మంత్రి రామనారాయణరెడ్డిని కలిసిన వెంకటరెడ్డి సొసైటీ చైర్మన్ నియామకానికి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సొసైటీ అభివృద్ధికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, నాయకుల సలహాలు సూచనలతో తన వంతు కృషిచేస్తానని సహకారం అందించాలని మంత్రి రామనారాయణరెడ్డిని వెంకటరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోన అభివృద్ధికి సహకరించి నిధులు మంజూరు చేయాలని మంత్రిని భైరవకోన దేవస్థానం నిర్వాహకులు శ్యామసుందరరాజు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

### ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి

### బదిలీపై వచ్చిన సచివాలయ ఉద్యోగులతో టిడిపి గ్రామ అధ్యక్షులు ఆనందరావు



టంగుటూరు, మేజర్‌న్యూస్: అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని తెలుగు దేశం పార్టీ పొందూరు గ్రామ కమిటీ అధ్యక్షులు ఏరువ ఆనందరావు సూచించారు. మండల పరిధిలోని పొందూరు గ్రామ సచివాలయంలో ఇటీవల బదిలీలపై వచ్చిన ఉద్యోగులతో సమావేశం అయ్యారు. గ్రామ పరిస్థితులను వివరించారు. ఎక్కవశాతం పేదవర్గాలు ఉన్నారని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించే విషయంలో నిర్లక్ష్యం ఉండరాదని కోరారు. ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని, మీ కృషిలో మేము భాగస్వాములు అవతామని ఏరువ ఆనందరావు ఉద్యోగుల్లో మనోధైర్యం నింపారు. ఆయనతో పాటు గ్రామ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యే బిఎన్‌ను కలసిన నూతన ఏఎంసి డైరెక్టర్ కొనిజేటి ధనుష్



నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మార్కెట్ యార్డ్ నూతన డైరెక్టర్‌గా ఎన్నికైన కొనిజెటి ధనుష్ గురువారం నియమించిన ఒంగోలు, మంగమూరు రోడ్డు, మర్రిచెట్టు దగ్గర గల సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి తన ఏఎంసీ డైరెక్టర్‌గా నియమించటం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి బాబు, మద్దిపాడు మండల అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం, చదలవాడ ఎం.పీ.టీ.సీ పమిడిముక్కల శివ క్రిష్ణ, చదలవాడ సొసైటీ చైర్మన్ కేశినేని నాగరాజు, సాయిచరణ్, గంగిశెట్టి నాగేశ్వరావు, కొండపి బ్రహ్మం, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర 2040 దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోంది

పొదిలి, మేజర్ న్యూస్: స్వర్ణాంధ్ర 2004 దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుందని రెండవ సచివాలయం కార్యదర్శి ఆర్ సుబ్బారావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి4 పథకం గ్రామసభ గురు వారం పట్టణం లోని నవాబ్ మిట్ట ఎంపీపీ స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 దిశగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో ఉన్న 20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పి4 మోడల్ ప్రభుత్వ,దాతల, ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10 శాతం తెలుగు ప్రవాసాంధ్రులు, మరియు అధిక సంపన్నుల సహకారంతో పేదరికం లేని సమాజం సాధించాలనే లక్ష్యంతో పి4 సర్వేనందు ప్రభుత్వం నిర్దేశించిన పేర్లు మరియు వారి డేటా పొందుపరిచారు. సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్,యూనిట్ ఇంచార్జి ఎండి గౌస్, వార్డు అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, షేక్ అల్లాబక్ష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



పొదిలి, మేజర్‌న్యూస్ : అన్ని వర్గాల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల క్లస్టర్ ఇంచార్జి ఆవులూరి ఎలమంద పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఏలూరు పంచాయతీ పరిధిలోని సల్లూరు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాలు అందించి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పామూరులో మంత్రి, ఎమ్మెల్యేకు ఘనస్వాగతం

## ఆనం, ఉగ్రనరసింహారెడ్డిని సన్మానించిన నాయకులు

## కనిగిరి నుండి నెల్లూరు వెళ్లే మార్గంలో టిడిపి శ్రేణుల ఆత్మీయ ఆహ్వానం

పామూరు, మేజర్‌న్యూస్: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కనిగిరిలో విజయవంతంగా ముగించుకొని నెల్లూరు బయలుదేరిన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ని పామూరు జాతీయ రహదారి వద్ద ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్, ఆయుష్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు స్వయంగా స్వాగత దుశ్శాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేస్తూ మంత్రికి, ఎమ్మెల్యేకు తమ ఆత్మీయతను చాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పల్లె ప్రజల



జీవన ప్రమాణాల్ని మార్చేస్తున్నాయి. మంత్రి, ఎమ్మెల్యే ప్రజల్లో నడుస్తూ అభివృద్ధిని దగ్గరగా తీసుకెళ్తున్నారు. ఇటువంటి ప్రజా నాయకులను సన్మానించడం మా అదృష్టం అని టిడిపి నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.

## 31 వరకు పోలీస్ యాక్ట్ అమలు: డి.ఎస్.పి లక్ష్మినారాయణ

దర్శి, మేజర్‌న్యూస్:దర్శి సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 31వరకు పోలీస్‌యాక్ట్ అమల్లో ఉంటుందని దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ తెలిపారు. దర్శి సబ్ డివిజన్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు, తాళ్ళూరు, త్రిపురాంతకం, కురిచేడు, దొనకొండ, పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఈ నెల జులై 1 నుండి ఈ నెల ఆఖరు జులై 31 వ తేదీ వరకు అమలులో ఉన్నదని, ఈ కాలంలో, ప్రజల శాంతి భద్రతలను కాపాడేందుకు, సామాజిక శాంతికి భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు, సబ్ డివిజనల్ పోలీసు అధికారి ముందస్తు అనుమతి లేకుండా ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు చేపట్ట రాదని, అలాగే పెద్ద సంఖ్యలో గుంపులుగా చేరి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదని, ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘించి, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అనుమతి లేకుండా ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు లాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లయితే, వారి పై సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయ అని డి.ఎస్.పి తెలిపారు.

## ‘పి-4’ లక్ష్యాన్ని చేరుకోవాలి

### కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ స్ఫూర్తితో జిల్లాలో ‘పి-4’ కార్యక్రమాన్ని అమలు చేయటంపై అధికారులు మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంతో పాటు సంబంధిత వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్‌లో పొందుపరచడంపై జిల్లా అధికారులకు గురువారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో పాటు ఆయా అంశాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున వచ్చిన స్వర్ష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ ఆలోచన, లక్ష్యాలతో పాటు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను స్వర్ష్ ఈ సందర్భంగా వివరించారు. పీ – 4 కోసం రూపొందించిన పోర్టల్‌ను వివరించి, అధికారులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ వరలక్ష్మి, డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు, ఇంచార్జ్ సిపిఓ స్వరూప రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దటీజ్ ఎమ్మెల్యే దామచర్ల



**మొదటి పేజీ తరువాయి** ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు తీసుకొచ్చింది. ప్రజల ఇళ్ళ దగ్గరకు వెళ్ళినప్పుడు నేరుగా తన సమస్యలు చెప్పలేకపోతున్నట్టు గుర్తించారు. ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం వినూత్నంగా ఆలోచించి నగరంలో ప్రధాన కూడళ్ళల్లో ప్రజావాణి బాక్స్‌ల పేరుతో ప్రజా ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేశారు. తమ సమస్యలను వివరిస్తూ ఊరు, పేరు, ప్రాంతం వంటి వివరాలతో కూడిన చిరునామా, సెల్‌ఫోన్ నెంబర్‌ను రాయాలని సూచించారు.

### 48 గంటల్లోనే సమస్యను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే దామచర్ల

ప్రజావాణి బాక్స్‌లను ఫిర్యాదులను సేకరించిన 48 గంటల్లో సమస్యకు పరిష్కార మార్గం చూపేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే జనార్ధన్ హామీ ఇచ్చారు. అలాగే ఫిర్యాదులు చేసే వారి వివరాలను ఇతరులకు తెలియకుండా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఇలాంటి ఫిర్యాదుల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యలు పరిష్కరించేందుకు వీలవుతుందని, ఈ సౌకర్యాన్ని ఒంగోలు ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే జనార్ధన్ కోరారు.

## ఘనంగా వడ్డే వేణు జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్ న్యూస్ : పొదిలి తాలూకా జర్నలిస్ట్ యూనియన్ మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డే వేణు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వీధిలో వడ్డే వేణు డాక్యుమెంట్ కార్యాలయంలో పలువురు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో,కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వడ్డే వేణు జన్మదిన కేకును కట్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నర్రా వెంకటేశ్వర రెడ్డి, పింగళి భానుచందర్, ముల్లా బడే, అంకిరెడ్డి, ఆచారి, కొండలు, దస్తా విలేకరులు భాను, చిరంజీవి, కోటి, సీతారామయ్య, రాముడు, పత్తిపాటి జనార్ధన్, కాకముని శ్రీను, వరదరాయుడు, నాగార్జున, శ్రీనాథ్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకాటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### మలేరియా, డెంగ్యు వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### రామతీర్థం గ్రామంలో పర్యటించిన డిఎంహెచ్‌వో టి.వెంకటేశ్వర్లు





ఒంగోలు, మేజర్‌న్యూస్: దోమ కాటు వ్యాధులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి. వెంకటేశ్వర్లు సూచించారు. బండ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రామతీర్థం గ్రామంలో జరుగుతున్న రెసిడియల్ స్ప్రేయింగ్ రెండవ రౌండ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లామలేరియా అధికారి యన్.మధుసూదనరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో మాట్లాడుతూ వర్షా కాలంలో దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యాలతో పాటు మొదలైన వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రజలు అందరూ సహకరించి దోమల నివారణ మందును ఇళ్లలో స్ప్రే చేయించుకోవాలని సూచించారు. దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వల లేకుండా చేసుకొని దోమల వృద్ధిని అరికట్టాలి. వేపాకు పొగ వేసు కోవాలని, జ్వరం ఉన్న యెడల సమీపంలోని ఆరోగ్య కార్యకర్తలనుకాని సిహెచ్.ఓలని కాని సంప్రదించాలని వెంటనే ప్రాథమిక చికిత్స పొందాలని సూచించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేను పాటించి వారం రోజులుగా వాడకుండా ఉన్న నీటి నిల్వలను పారబోసి దోమల వ్యాప్తిని అరికట్టాలని, అదే విధంగా రామతీర్థం గ్రామంలోని వాడని బావుల్లో గంభుషియా చేపలను డిఎంహెచ్‌వో విడుదల చేశారు. రామతీర్థం గ్రామంలో జరుగుచున్న వ్యాధి నిరోధిక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. చీమకుర్తిలో ఉన్న రెండు పట్టణ ప్రాథమిక కేంద్రాన్ని సందర్శించి వారికీ కేటాయించిన కాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఆబ ఐ.డి.లను సకాలంలో ఆచరణ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. చీమకుర్తి మునిసిపల్ కమిషనర్‌ని కలసి చీమకుర్తిలో నిర్మాణంలో ఉన్న పట్టణ ఆరోగ్యకేంద్రా భవనాన్ని పరిశీలించారు. మిగులు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. హరిని, సబ్ యూనిట్ ఆఫీసర్ పి. శ్రీనివాసులు, సాగర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్. ప్రసాదరావు, మాధవరావు, ఏ.యన్.యం, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఫీల్డ్ వర్కర్ పంచాయతీ సెక్రటరీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ్ రెజిమెంట్‌ను వెంటనే అమలు చేయాలి: బొట్లా రామారావు

### నగరంలో బైక్, కారు ర్యాలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు నగరంలో యాదవుల భారీ బైక్, కార్ల ర్యాలీ జరిగింది. పెళ్లూరులోని గంగమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరి యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటి వరకు జరిగిన 8 యుద్ధాల్లో రెజంగ్లా యుద్ధం చాలా ప్రాముఖ్యత కలిగినది. ఇది దేశానికి గర్వకారణం అని 18 నవంబర్ 1962న, భారతదేశంలోని లడఖ్‌లోని రెజంగ్లా వద్ద చైనాతో పోరాడిందని, కుమావోన్ రెజిమెంట్‌లో 120 మంది యాదవ సైనికులు ఉన్నారు. వీరికి మేజర్ షైతాన్ సింగ్ నాయకత్వం వహించారని 120 మంది అహిర్‌లు భారతీయ సైనికులు – 5000 మంది చైనా దళాలను ఎదుర్కొన్నారు. ఈ దాడిలో 1310 మంది చైనా సైనికులను హతమార్చారని

114మంది ధైర్యవంతులైన యాదవ రెజిమెంట్‌కు చెందిన సైనికులు భారతమాత రక్షణలో అమరులయ్యారన్నారు. రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలు అధ్యక్షులు బొట్లా రామారావు, సుబ్బారావులు మాట్లాడుచూ రెజంగ్లా యుద్ధ భూమిని 3 నెలల తర్వాత అనగా 10 ఫిబ్రవరి 1963న సందర్శించిన భారతీయ రక్షణ శాఖ శోధన బృందం నిర్ఘాంత పోయే విషయాలను చవిచూసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొట్లా సుబ్బారావు, కార్పోరేటర్ నాగం వెంకట శేషయ్య, రాష్ట్ర నాయకులు కుట్టుబోయిన కోటి యాదవ్, కొత్తగొర్ల వెంకటేశ్వర్లు యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు శంకర్ యాదవ్, మల్లెబోయిన రాజు, పెద్దన్నయాదవ్, చెన్నుబోయిన మస్తాన్ రావు యాదవ్, కసిబిసి నాగేశ్వరరావు,ఆవుల రాధాకృష్ణ, పిగిలి శ్రీను,బొట్లా మాల్యాద్రి, కృష్ణ యాదవ్, ఆర్కే యాదవ్, బొడ్డు వేణు, బొబ్బాల భాను, మోడుబోయిన నాగేశ్వర రావు, పేరయ్య, రాజ్యలక్ష్మితో పాటు యాదవ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య




ఒంగోలు, మేజర్‌న్యూస్: నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం ఒంగోలు మల్లయ్య లింగం భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు మొజ్జాడ యుగంధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు సూపర్ సిక్స్ అమలు చేస్తాం నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు. వీటితో పాటుగా ఇచ్చిన వివిధ 143 ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగం, ఉపాధి కల్పించాలని కోరారు. నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు పోరాడితేనే భవిత అని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తుందని అన్నారు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పోతుల ప్రభాకర్,వై బాబి, జి.నాగరాముడు, కే. శ్రీనివాసులు, షేక్ సుభాని, కత్తి రవి పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
శుక్రవారం 18 జూలై 2025



# రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ సారథి చంద్రబాబే: గొట్టిపాటి లక్ష్మి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు నిరాజనాలు పలుకుతున్నారని, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ సారధి చంద్రబాబు నాయుడు అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ముండ్లమూరు మండలం వేంపాడు, రాజగోపాల్ రెడ్డి నగర్ గ్రామంలో వైసీపీ నుండి పలు కుటుంబాలు గురువారం సాయంత్రం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం కులమతాలకతీతంగా వర్గవైశ్యమ్యాలకతీతంగా అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్న కూటమి పాలనకు ప్రజలందరూ జేజేలు పలుకుతున్నారని ఆమె అన్నారు. వైసీపీని వీడి టిడిపిలో తొట్టెంపూడి సుందర్రావు వారి కుటుంబ సభ్యులు, గోపనబోయిన వెంకట్రావు సతీమణి మార్తమ్మ వారికుటుంబ సభ్యులు, బ్రహ్మాజీ, సతీమణి శారమ్మ కుటుంబ సభ్యులు, గోపనబోయిన పెద్ద శివవారి కుటుంబ సభ్యులు, సుందర్రావు, వెంకట్రావు ఆధ్వర్యంలో రెండు గ్రామాలలో మంది వైసీపీని వీడి టిడిపిలో చేరడం చేరారు. రాజగోపాల్ రెడ్డి నగర్‌లో తెలుగుదేశం పార్టీ జెండాను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మండలంలోని వివిధ హెూదాలో ఉన్న సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు స్థలం పరిశీలించిన గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉల్లగల్లులో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయు స్థలాన్ని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పరిశీలించారు. అద్దంకి దరిశి ఆర్ అండ్ బి మెయిన్ రోడ్‌లో ఎస్సీ కాలనీకి ఎదురుగా స్థలాన్ని పరిశీలించారు. త్వరితిగతిన నిర్మాణ పనులు చేపట్టాలని డాక్టర్ సాగర్ గ్రామ టిడిపి నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణస్వామి సన్నిధిలో పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో గురువారం నిర్వహించిన ఆరాధన మహెూత్సవం భక్తిశ్రద్ధలతో అత్యం త వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా టిడిపి పామూ రు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి పూలదండతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసా ద్, టిడిపి నాయకులు పువ్వాడి రామారావు, క్లస్టర్ ఇంచార్జ్ అడుసుల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు పాల్గొని స్వామివారికి శరణాగతితో పూజలు నిర్వహించారు.

## మంగమూరు సొసైటీ అధ్యక్షులుగా నారాయణరావు బాధ్యతలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మం డలంలోని మంగమూరు సొసైటీ అధ్యక్షులుగా నల్లూరి నారాయణరావు గురు వారం బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా త్రీ మెన్ కమిటీ డైరెక్టర్లుగా కంకణాల గోపికృష్ణ, ఎస్.కె.మస్తాన్ సాహెబులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని మంగమూరు సొసైటీ కార్యదర్శి నల్లూరి ఏసుబాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, ఎన్ఎస్ పిడిసి సంఘం అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి పెద శ్రీనివాసరావు, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## శ్రీ పందిళ్ళమ్మ అమ్మవారి సిడి మహెూత్సవం ప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రావూరుపేట నందు గల విజయ గణపతి దేవస్థానం నందు (స్టేజీ వద్ద) గురువారం శ్రీ పందిల్లమ్మ అమ్మవారి సిడి మహెూత్సవం మధ్యాహ్నం12 గంటలకు గ్రామ పెద్దలచే ఘనంగా ప్రారంభించబడింది. పందిళ్ళమ్మ పుట్టింటి ఆచాంస్తులు గుంటూరు శ్రీనివాసరావు రేవతి దంపతుల అల్లుడు పేరిశెట్ల ఆంజనేయులు వారి ధర్మపత్ని రమాదేవి ఆధ్వర్యంలో పందిళ్ళపల్లి పెద్దలు తిరుమల శ్రీనివాసరావు సహకారంతో పందిల్లమ్మ అమ్మవారి సిడి మహెూత్సవం పసుపు కుంకుమలతో బయలుదేరింది. ఈ సందర్భంగా తిరుమల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి అమ్మవార్ల పొంగల్లు ప్రారంభమైనట్లు పోలేరమ్మ అమ్మవారికి, మా లక్ష్మమ్మ అమ్మవారికి సద్ది నైవేద్యాలు, పోతురాజు స్వామికి వడపప్పు పానకం సమర్పించడం జరిగిందని తెలుపుతూ, ఈరోజు పుట్టింటి నుండి నుండి మెట్టినింటికి పసుపు కుంకుమతో సిడి మహెూత్సవం బయలుదేరిందని రేపు ఉదయం నుండి రాత్రి వరకు పందిళ్ళపల్లి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి శనివారం 10 గంటలకు అమ్మవారి ఆలయాన్ని చేరుకుంటుందని అమ్మవారి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పందిల్లమ్మ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి శాంతినికేతన్ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి సుశీల, తిరుమల శ్రీనివాసరావు, కోలా రామయ్య, తిరుమల సాంబయ్య, రొండా నారపరెడ్డి, ఆనాల పెద నరసింహ, తిరుమల రవితేజ, రావురి గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని మిట్టపాలెం శ్రీనారాయణస్వామి ఆరాధన మహెూత్సవం సందర్భంగా గురువారం పలువురు టిడిపి నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళశారాధన మండపంలో హెూమపూజలలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.పురం, పామూరు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, పువ్వాడి వెంక టేశ్వర్లు, దేవస్థానం ధర్మకర్త కొమ్మినేని చినఆది నారా యణ, ట్రస్టుబోర్డు మాజీఛైర్మన్ పాముల పాటి మాధవప్రసాద్, సీనియర్ నాయకులు ఎన్.సి. మాలకొండయ్య, పి.రవికుమార్, ఏ.ప్ర భాకర చౌదరి, బొబ్బూరి రమేష్, అమడసాని బాలకే శవరెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, టి.యల్.నారాయణ, కె.వెంకటకొండయ్య, కె.వెంకటరావు, శేఖర్, ప్రసాద్, సుబ్బయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారంచేడు ఘటనతో ఉద్యమించిన దళిత జాతి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని విజయనగరకాలనీలో గ్రామంలో కారంచేడు మృతవీరుల 40 సంస్మరణ సభ నిర్వహించారు. మృతవీరుల రుదిరక్షేత్రం వద్ద దళిత, బహుజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కారంచేడు ఉద్యమం దేశంలోనే తొలి దళితుల పొలికేకగా మారి ఎన్నో దళిత, బహుజన ఉద్యమాలకు పుట్టినిల్లు అయిందన్నారు. భారత దేశానికి స్వాతంత్రం పోరాటం ఎలాంటిదో, అలాగే దళితులకు కారం చేడు ఉద్యమ పోరాటం అట్టిదని ప్రధానంగా ఎందరో దళిత ప్రజా సంఘాల నాయకులుగా ఎదగడానికి, నాయకులను అందించే ఉత్పత్తి కేంద్రంగా ఆనాడు కారంచేడు ఉద్యమం విరా జిల్లింది అని, వారి ప్రాణ త్యాగాలు మరువలేని వన్నారు. కార్యక్రమ ంలో ఆల్ ఇండియా బీఎస్పీ అధ్యక్షులు బక్క పర ంజ్యోతి, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, మాజీ ఎమ్మెల్యే రాజారావు, కారంచేడు ఉద్యమ సీనియర్ నాయకుడు దుడ్డు భాస్కరరావు, తేళ్ల సుబ్బారావు, తేళ్ల లక్ష్మీ ప్రసాద్, తేళ్ల దేవదానం, తేళ్ల ప్రసాద్, దుడ్డు ఏసు పాదం, మున్నంగి నాగరాజు, మున్నంగి లక్ష్మయ్య, గోసాల ఆశీర్వా దం, బైరీ నరేష్, కవి, జూపాక సుభద్ర పాల్గొన్నారు.



## ఏడాది పాలనలో ఎన్నో మోసాలు

### - వైసిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ ఏడాది పాలన ఎన్నో మోసాలు అబద్దాలతో కొనసాగిందని వైసిపి చీరాల నియోజకవర్గం ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ కార్యాలయం వెనక గల సమావేశ మందిరము వేటపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ వైసిపి నేతలను వేధిస్తుందని ఆరోపించారు. బూటకపు మాటలు, అబద్ధపు ప్రచారాలతో కాలం వెలదీస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వేటపాలెం మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వేటపాలెం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి డైట్ కౌన్సిలింగ్ ప్రారంభం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు డైట్‌లో ఈనెల 17న గురువారం నుండి కౌన్సిలింగ్ సంబంధించి అభ్యర్థుల ఒరిజి నల్ సర్టిఫికెట్స్ వెరిఫై కార్యక్రమాన్ని చేపట్టినట్టు డైట్ ప్రిన్సిపాల్ సోమా సుబ్బారావు తెలిపారు. ఈనెల 22వ తేదీ వరకు కౌన్సిలింగ్‌కు సంబంధించి ఆయా అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను తెలుగు, ఇంగ్లీష్ మీడియంకు సంబంధించి రెండు టీములు ద్వారా పరిశీలిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. డి.ఈ.ఈ సెట్ 2025 కన్వీనర్ వారి ఉత్తర్వులు మేరకు కౌన్సిలింగ్ ప్రక్రియను చేపట్టినట్టు ఆయన వెల్లడించారు. ప్రొవిజనల్ అడ్మిషన్ లెటర్ తో వచ్చిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలించి ఫైనల్ అడ్మిషన్ లెటర్‌ను ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. జిల్లా డైట్‌తో పాటు దర్శి, కనిగిరి ప్రైవేటు డైట్ కళాశాలల కౌన్సిలింగ్ సంబంధించి అభ్యర్థుల సర్టిఫికెట్స్‌ను వెరిఫై ప్రక్రియను చేపట్టినట్టు ఆయన వెల్లడించారు. గురువారం నలుగురు అభ్యర్థులకు సీట్లు కేటాయించడం జరిగినట్టు డైట్ ప్రిన్సిపాల్ సోమా సుబ్బారావు పేర్కొన్నారు.

## విద్యుత్తు వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని విద్యుత్ భవన్లో ఏపీ సీపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు విక్టర్ ఇమ్మానుయేలు రిటైర్డ్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయవాది, సాంకేతిక సభ్యులు, ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కట్ట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకి కొత్తపట్నం, నాగులుప్పలపాడు, ఒంగోలు టౌన్, సంతనూతలపాడు, టంగుటూరు, చీమకుర్తి, మరిచెట్లపాలెం నుంచి వినియోగదారులు వచ్చారు. మొత్తం 18 అర్జీలు ఈ సదస్సులో వినియోగదారులు అందించడం జరిగింది. వాటి మీద సంబంధిత అధికారులని, వినియోగదారున్ని ఒకే తాటి మీదకు తీసుకొచ్చి పరిష్కార మార్గం చూపటం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న వినియోగదారులు తమ సమస్యలకు పరిష్కారం అందినందుకు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోయిన వినియోగదారులు విజయవాడలోని తమ కార్యాలయంలో అర్జీ ఇవ్వచ్చని లేదా ఆన్లైన్లో కూడా అర్జీ నమోదు చేసుకోవచ్చని విక్టరీ మాన్యువల్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ హరిబాబు, సుబ్బారావు, డిఇలు పాండు రంగారావు, శ్రీకాంత్ మోహన్, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.





## మీ పాలన బాగుంది.. మళ్లీ మా ఎమ్మెల్యే మీరే

### నాడు - నేడు టిడిపి హయాంలోనే ఒంగోలు అభివృద్ధి

### 'సుపరిపాలనలో తొలి అడుగు'లో దామచర్లను ఆప్యాయంగా పలకరించిన ప్రజలు

### 34, 35 డివిజన్లలో ఇంటింటికి పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మీ పాలన బాగుంది...నాడు – నేడు తెలుగు దేశం పార్టీ హయాంలోనే ఒంగోలు నగరం అభివృద్ధి చెందింది, చెందుతోంది. రానున్న రోజుల్లో కూడా మళ్లీ ఎమ్మెల్యేగా మీరే రావాలయ్యా...అంటూ 'సుపరిపాలనలో తొలి అడగు'లో పర్యటిస్తున్న ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను నగర ప్రజలు అప్యాయంగా కలకరిస్తూ స్వాగతం పలుకుతున్నారు. గురువారం నగరంలోని 34, 35వ డివిజన్లలో ఇంటింటికి దామచర్ల పర్యటించారు. కూటమి సర్కార్ ఏడాది సుపరిపాలనపై ముద్రించిన కరప్రతాలను కాలనీవాసులకు అందజేశారు. ఏడాది పాలనలో ఒంగోలు నియోజకవర్గంలో అనేక అభివృద్ది పనులు చేసుకున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో కూడా అభివృద్ధిలో ఒంగోలు నగర దిశా దశ మారుస్తానని హామీ ఇచ్చారు. నగర అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేలా అధికార వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దామచర్ల వెంట ముఖ్య నేతలు, డివిజన్ల నేతలు, తెలుగు మహిళలు, కాలనీ మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన కనిగిరి ఏఎంసి చైర్మన్



పామూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌ను గురువారం విశాఖపట్నంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి సంస్థాగత పరంగా గణనీయమైన మార్పులకు నూతన అధ్యక్షుడు పునాదివేసే అవకాశముందని శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి తన పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.





## ప్రజారోగ్యం కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం


### సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం

### కనిగిరి అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఉగ్రతో కలిసి పాల్గొన్న మంత్రి ఆనం

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. గురువారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో 38 మంది లబ్ధిదారులకు రూ.24,26,532ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ఆయన అందజేశారు. అనంతరం శ్రీ విజయ మార్తాండేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. డోర్ టు డోర్ తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. అనంతరం గార్లపేట రహదారి నుంచి మోడల్ స్కూల్ వరకు కోటి వ్యయంతో నిర్మించిన సిమెంట్ రహదారిని మంత్రి ప్రారంభించారు. అనంతరం మోడల్ స్కూలు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు టిడిపి, జనసేన, బిజేపి నాయకుల ఇంటింటికి ప్రతి ఒక్కరూ వచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా తల్లికి వందనం కనిగిరి నియోజకవర్గంలో 29,501 మంది తల్లుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేసినట్లు తెలిపారు. గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు ఇబ్బంది పడే వారని ఆసమస్యలు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో దేవాదాయ భూముల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఎకరాల దేవాదాయ భూమి ఉండగా మరో 1.80 లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు ఏడాదిలో గుర్తించడం జరిగిందని తెలిపారు. అన్యాక్రాంతమైన భూమిని కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు స్వాధీనం చేసుకుంటారని అవసరమయితే కోర్టుకు వెళ్లయినా భూమిని వెనక్కి తీసుకుంటామని తెలిపారు. కనిగిరి నియోజకవర్గం లో ఇప్పటికే 304 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద 3.16 కోట్లు చెక్కులు అందజేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి ,డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఈఓ గిరిరాజు నరసింహబాబు, టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, ఎన్టీఆర్, కె.మారుతీ కుమార్, వివిఆర్ మనోహరరావు, కె.సురేష్, నంబుల వెంకటేశ్వర్లు, బేరి పుల్లారెడ్డి, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, కొండా కృష్ణారెడ్డి, కరణం అరుణ, వాజిదా, తులసి తదితరులు పాల్గొన్నారు.

## చీరాల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పొత్తూరి సుబ్బయ్య

### మెజారిటీ సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవం - త్వరలో మరో వైస్ చైర్మన్ ఎన్నికతో అన్ని వర్గాలకు సమన్యాయం: ఎమ్మెల్యే




చీరాల, మేజర్ న్యూస్: చీరాల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా 18వ వార్డు కౌన్సిలర్ పొత్తూరి సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మెజారిటీ సభ్యులు ఆమోదం తెలపడంతో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు సుబ్బయ్య ఎన్నికను ఏకగ్రీవం చేశారు. నిన్నటి రోజున 19వ వార్డు తెదేపా కౌన్సిలర్ మించాల సాంబశివరావును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఇక చైర్మన్, వైస్‌చైర్మన్‌కు ఎమ్మెల్యే మాలకొండయ్య, తెదేపా అధికార ప్రతినిధి మహేంద్రనాథ్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. నూతన చైర్మన్, వైస్‌చైర్మన్‌లకు తోటి సభ్యులు, కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల మున్సిపాలిటీ చైర్మన్ వైస్‌చైర్మన్‌లపై కొన్ని కారణాలతో అవిశ్వాసం పెట్టాల్సి వచ్చిందన్నారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మరొక వైస్ చైర్మన్ ఏర్పాటుచేసి సామాజిక న్యాయం చేస్తామన్నారు. ఇక నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్, వైస్ చైర్మన్‌లతో సభ్యులందరూ సమన్యాయంగా కలిసి చీరాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎవరు సహకరించిన సహకరించకపోయిన అందరినీ కలుపుకుపోయి చీరాల మున్సిపాలిటీ అభివృద్ధికి చైర్మన్ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ గంగాధర్‌గౌడ్, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, కమిషనర్ అబ్దుల్ రషీద్, ఇతర శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో హోం మంత్రి అనిత

### సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా పెనుగుదురుపాడు, వేటపాలెంలో ఇంటింటికి హోం మంత్రి




చుండూరు (భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: చుండూరు మండలం పెనుగుదురుపాడు, వేటపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు, వేటపాలెం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణలో హెూం మంత్రి వంగలపూడి అనిత, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, కృష్ణ–గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా దుండిపాలెం నుంచి వేటపాలెం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. పెనుగుదురుపాడు, వేటపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి కరపత్రం అందజేశారు. వేటపాలెం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ చేశారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టిడిపి యాప్ ద్వారా అప్డేట్ చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కూటమి సంక్షేమం, అభివృద్ధిని గామ గ్రామాన ఇంటింటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను తెలియజేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి: డిఎంహెచ్‌వో





బాపట్ల, మేజర్‌న్యూస్: ఆర్.ఎం.పి లు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చెయ్యాలని హెచ్చరించారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ.స్థానిక ఎన్జీవో హెూం లో గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ఆధ్వ ర్యంలో జిల్లాలోని ఎం బీ బీ ఎస్ చదవకుండా ప్రాక్టీస్ చేస్తున్నటువంటి వారికి (ఆర్.ఎం.పి) ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ ఆర్ ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, ఇంజక్షన్లు చేయరాదని ,సెలైన్లు ఎక్కిం చరాదని, ఇతర వైద్యము చేయ రాదని, గ్రామంలో అనేక ఆరోగ్య సమస్యలతో వారి వద్దకు వచ్చిన వారికి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేసి వారి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం పంపించాలని ,తమ పరిధిని అతిక్రమించి వైద్యం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ ,బాపట్ల జిల్లా పరిధిలోని ఆర్ ఎం పీలు పాల్గొన్నారు.

## మోకాళ్లపై పారిశుద్ధ్య కార్మికుల నిరసన



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరి ష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె గురువారం రెండవ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మెలో భాగంగా కార్మికులు మోకాళ్లపై నిల్చుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలో జనాభాకు తగ్గట్టు పారిశుద్ధ్య కార్మికులు లేరని అదనపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. సంక్రాంతి కానుకలు ఇవ్వా లని, పనిముట్లు అందజేయాలని, దుస్తులు పంపిణీ చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలన్నారు. కార్మికులకు పిఎఫ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చార్లెస్, లక్ష్మయ్య, ప్రసాద్, సిఐటియు నాయకులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నలుగురిపై గృహ హింస కేసు నమోదు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నలుగురిపై గృహహింస కేసు నమోదైన ఘటన మండల కేంద్రంలోని వెలిగండ్ల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వెలిగండ్ల గ్రామానికి ఓ యువతిని రంగారెడ్డి జిల్లా నార్సింగి పట్టణానికి చెందిన చిట్టి వెంకట మురళీకృష్ణకు 2023లో ఇచ్చి వివాహం చేశారు. వివాహ సమయంలో 9 లక్షల విలువ గల బంగారం 2 లక్షల నగదు ఇతర లాంచనాలతో తల్లిదండ్రులు వివాహాన్ని జరిపించారు. మూడు నెలలు ఆ యువతిని భర్త బాగానే చూసుకున్నారని తరువాత తమకు అదనపు కట్నం కావాలంటూ భర్త అత్త మామ ఆడపడుచు నన్ను చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆ యువతి ఫిర్యాదులో తెలిపింది. మానసికంగా శారీరకంగా వారు హింసిస్తూ నానా బూతులు తిట్టి కొట్టేవారని తెలిపారు. పలుమార్లు తమ తల్లిదండ్రులు, పెద్దలు నార్సింగి కు వెళ్లి వారితో మాట్లాడిన వారిలో మార్పు రాకపోవటంతో భర్త చిట్టి వెంకట మురళీకృష్ణ, అత్త చిట్టి రమణమ్మ, మామ చిట్టి వెంకటనారాయణ, ఆడపడుచు చిట్టి చందన (సురేఖ) పైన పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఘనంగా భూపతిరావు జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్టతతో పాటు ఎమ్మెల్యే గా వేగేశన నరేంద్రవర్మరాజు గెలుపుకు కృషి చేసి న వారిలో ఏపూరి భూపతిరావు ఉన్నారని టీడీపీ పార్టీ నాయకులు ,కార్య కర్తలు కొనియాడారు. కర్లపాలెం టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు భూపతిరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయ కులు మాడా శ్రీనివాసరావు, మల్లారపు శ్రీనివాసరావు, బుల్లియ్య, ప్రకాశ రావు,చీరాల శ్రీనివాసరెడ్డి,కట్టా సుజాత, నాగఅంజనేయులు, శ్రీనివాసరావు, శవనం శ్రీనివాసరెడ్డి, జనసేన చిలకల సురేంద్ర,కరిముల్లా ఖాన్,కుమ్మరి కుంట దాస్,మునిపల్లి చిన్న,కుంచాల నాగిరెడ్డి, యిర్మీయా పాల్గొన్నారు

## పశువులబీడు భూమి అటవీశాఖకు కేటాయించరాదు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్ళపల్లె గ్రామరెవె న్యూ పరిధిలో పశువుల బీడుభూమిని ప్రభుత్వం అటవీశాఖకు కేటాయింపు ప్రయత్నాలు విరమించుకుని గ్రామస్థులకు న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని ఆనికాళ్ళపల్లె గ్రామస్థులు టిడిపి క్లస్టర్ యూనిట్ ఇంచార్జి డాక్టర్ షేక్ అక్బర్ ,గ్రామటిడిపి అధ్యక్షుడు వై.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేనుకు వినతిపత్రం అందజేశారు. ఆనికాళ్ళపల్లె గ్రామానికి చెందిన రెవెన్యూ సర్వేనెంబర్ 106-3 నందు పశువుల బీడుభూమిని 355 ఎకరాలు గతంలో అటవీశాఖకు కేటాయించినట్లు ఇంకో 5ఎకరాల భూమిని అటవీశాఖకు కేటాయించడానికి ప్రభుత్వం పరిశీలించినట్లు తెలిసిందని ప్రభుత్వం అటవీ శాఖకు పశువుల బీడుభూమి కేటాయింపును విరమించుకుని గ్రామస్థులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ చూడాలని అంతేకాకుండా ఆనికాళ్ళపల్లె గ్రామంలో పశువులు, జీవాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని మాకు జీవనోపాధి లేకుండా పశువులబీడును అటవీశాఖకు కేటాయించకుండా గ్రామస్థులకు న్యాయం చేయాలని గ్రామస్థులు తహశీల్దార్ హుస్సేనుకు విన్నవించారు.

## చిన్నగంజాంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'




చిన్నగంజాం, మేజర్‌న్యూస్: సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకొని హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ఇంటింటా సంక్షేమం, ప్రగతి అందిస్తుంది అని మోటుమర్రి రామసుబ్బారావు, అజాద్ పేర్కొన్నారు. మండలంలోని చిన్నగంజాం గ్రామంలో బూత్ నెంబర్ 276 నందు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు ఆదేశాలతో బూత్ కన్వీనర్ మోటుమర్రి రామసుబ్బారావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాదిలో సాధించిన విజయాలు, సంక్షేమం, చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి అబ్దుల్ కలాం ఆజాద్, తెదేపా సీనియర్ నాయకులు సందు శ్రీనివాసరావు, బయ్యా సతీష్ కుమార్, మాచవరపు రామాంజనేయులు, తుమ్మలపెంట జయరావు, మాచవరం వెంకటేశ్వర్లు, మాచవరపు సుబ్రహ్మణ్యం, పాలపోలు లక్ష్మీనారాయణ, గంటా నరసింహారావు, ధర్మవరపు యేసు, నారాయణ, గుడిపాటి సుబ్బయ్య, గుడిపాటి సుబ్బారావు, తుపాకుల మహేష్, షేక్ నబీషా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు పరిశీలించి చర్యలు తీసుకోండి



సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లాలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలపై, నాయకుల పై పెడుతున్న అక్రమ కేసులు తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు మేరుగ నాగార్జున జిల్లా ఎస్పీ తుషార్ డూడి నీ కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయం లో మేరుగ నాగార్జున ఆధ్వర్యం లో జిల్లా లోని నియోజకవర్గ ఇన్చార్జ్ లతో కలసి ఆయన తుషార్ డూడినీ నీ కలసి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా లోని అన్ని నియోజకవర్గాలలో స్థానిక శాసనసభ్యుల మెప్పుకోసం పోలీస్ అధికారులు వైఎస్ఆర్సీపీ నాయకులపై,కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని వాటిని వెంటనే పరిశీలించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ లు కోన రఘుపతి, ఈవూరి గణేష్, వరికూటి అశోక్ బాబు,తన్నీరు అంకమ్మారావు, ఎలావుల సోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సంఘాల అభివృద్ధికి కృషి: సొసైటీ చైర్మన్





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రాథమికవ్యవసాయ సహకార చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన బట్టు సుధాకర్ రెడ్డి గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్‌గా నియమితులైన బట్టు సుధాకర్ రెడ్డి, శేఖర్ కేతి వెంకట మురళి నెంబర్లుగా నియమితులైన వారిని తెలుగుదేశం మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ మాబు, వల్లభనేని కాశయ్య, మాజీ జెడ్పిటీసి జంగిలి పిచ్చయ్య, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, పూలమాలలు శాలువలతో సత్కరించారు. వ్యవసాయ శాఖ అధికారి డి.జవహర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్‌లు, మెంబర్లుగా నియమితులైన వారిని రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సొసైటీల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి మీ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అమ్మిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, తాతిరెడ్డి, బోళ్ల బాలకృష్ణారెడ్డి, జెడి లక్ష్మయ్య, కటికల దానం, గ్రామాల రైతులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ రద్దు చేయాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కరేడు లో బలవంతపు భూసేకరణ ప్రకటనను రద్దు చేయాలని నెల్లూరు జిల్లా రైతు సంఘం ప్రభుత్వాన్ని గురువారం నాడిక్కడ డి మాండ్ చేసింది. రైతు సంఘం నాయకులు కరేడు పంచాయ తీలోని, రామక్రిష్ణాపురం గిరిజన కాల ని, ఉప్పర పాలెం, పోలేరమ్మ గుడి, కొత్తపల్లె పాలెం, టెంకాయచెట్ల పాలెం, తదితర గ్రామాల్లో సందర్శించారు. ఈసం దర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, రైతు సంఘం జిల్లా కార్య దర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ కరేడు పం చాయతీ పరిధిలో మూడు కార్లు పండే పంటలు ఉన్నాయని, ఆకుకూరలు కాయగూ రలు పండ్ల తోటలకు ప్రసిద్ధిని, వీటిని ఆధారం చేసుకుని బ్రతికే వేలాదిమంది కూలీలు ఉన్నా రని, ఇలాంటి ప్రసిద్ధమైన కరేడు గ్రామాన్ని, కార్పొరే ట్ సంస్థలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం పూను కుంటే, కర్ణాటక రాష్ట్రంలో రైతులు ఏ విధంగా అయితే పోరాడి ప్రభుత్వం మెడలు వంచారో, అదే పద్ధతుల్లో కరేడు ప్రజానీకం పెద్ద ఎత్తున పోరాడు తారని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటే శ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా పాలిట దేవతవమ్మా నీవు



దర్శి, మేజర్‌న్యూస్: మా పాలిట దేవతవమ్మా నీవు మేము ఎన్ని జన్మలెత్తినా నీ రుణం తీర్చుకోలేనిది అమ్మ తల్లి బిడ్డలను కాపాడి మా పాలిట దైవంగా నిలివావు అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వేముల మహిళలు కృత జ్ఞతలు తెలిపారు. వేముల గ్రామానికి చెందిన ఓబుల్ రెడ్డి తేజస్విని దంపతులు పురిటి నొప్పు లు రావడంతో ఒంగోలులోని ఒక హాస్పిటల్లో చేర్పించగా ఆమె కవల బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే నెలలో నిండకపోవడంతో ప్రమాదం అని విజయవాడ హాస్పిటల్‌కు తీసుకువెళ్లాలని వైద్యులు సూచించారు. విజయవాడ ఆస్పటల్ తీసుకెళ్లగా ఒక్కరోజే మూడు లక్షల రూపాయలు ఖర్చయిందని ఒంగోలులో రెండు లక్షలు ఖర్చు అయిందని ఇకపై వైద్యానికి ఖర్చు పెట్టే సోమ గతం లేదని డాక్టర్ లక్ష్మీ,సాగర్ దంపతులకు తెలిపారు. డాక్టర్ లక్ష్మీదంపతులు మరో హాస్పటల్ డాక్టర్లతో మాట్లాడి అక్కడ వైద్యం చేయించారు. గుడి ఎదురు గల బజారుకి డాక్టర్ లక్ష్మీ దంపతులు ప్రజల సమస్యలు తెలు సు తెలుసుకుంటుండగా మహిళల్లో అక్కడికి వచ్చి మా పాలిట దేవతవమ్మా నీవు ఆపదలో ఉన్న మా కుటుంబానికి అండగా నిలిచి తల్లి బిడ్డల క్షేమంగా ఇంటికి పంపించావని, రూపాయి డబ్బులు కాకుండా మా బిడ్డలను బతికించిన దేవత అమ్మా నీవంటూ డాక్టర్ లక్ష్మీ దంప తుల కు వేముల మహిళల కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:సిపిఎస్ అమలు తేదీకి ముందే విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియామకం పొందిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు ల 57 ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్)బాపట్ల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావులు తీవ్రంగా ఖండించారు,గురువారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 57 ఉత్తరువు ప్రకారం ఈ రాష్ట్రంలో ముగ్గురు ఐఎఎస్ ఆఫీసర్లకు పాత పెన్షన్ అమలు చేసిన గత రాష్ట్ర ప్రభుత్వం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ చేస్తామని హామీ ఇచ్చి కాలయాపన చేసిందన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి కూడా పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ అదే దాటవేత ధోరణి ప్రదర్శించడం శోచనీయమన్నారు. పాత పెన్షన్ విధానం అమలుకై జులై 18 రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో జరుగు నిరసన లో ప్రతి ఒక్కరూ పాల్గొని నిరసన తెలియజేయాలని పాత పెన్షన్ అమలయ్యే వరకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పోరాడుతుందన్నారు.

## గుంట వేంకటేశ్వర స్వామి దర్శించుకున్న అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా అప్పలాయ గుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, శ్రీనివాసరావు ఇండస్ట్రియల్ బ్యాంక్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్‌తో కలసి దర్శనం చేసుకోవడం జరిగింది. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రజాసమస్యలను తీర్చి రాష్ట్రం కేంద్రం సహకారంతో ఆర్థికాభివృద్ధి సాధించడానికి స్వామి వారి దీవెనలు ఆశీర్వాదాలు సంపూర్ణంగా ప్రసాదించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో మరల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు.

## సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా బాల ఈశ్వరయ్య బాధ్యతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా గురువారం ఉదయం దుత్తా బాల ఈశ్వరయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. మొదటగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఎమ్మెల్యేకి నోట్ బుక్స్, పెన్నులు, స్కేల్స్, పెన్సిల్స్, జామెంట్రీ బాక్సులు, అందచేశారు. ఈ సందర్భంగా సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బాల ఈశ్వరయ్యకి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం గిద్దలూరు పట్టణంలోని సొసైటీ బ్యాంకులో ప్రత్యేక పూజలు నిర్వహించి పదవీ బాధ్యతలు స్వీకరించారు. త్రిమెన్ కమిటీ మెంబర్స్ అయిన బద్రి గోపాల్ రెడ్డి, చల్లగల్ల ఆనందరావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోగా విజయ బాధ్యతలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నగంజాం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా ఎన్.విజయ గురువారం బాధ్యతలను చేపట్టారు. ప్రకాశం జిల్లా దోర్నాల ఎంపీడీవోగా పనిచేస్తున్న విజయని ఇంచార్జి యంపిడివోగా నియమించారు. ఇప్పటి వరకు మండలంలో ఇన్‌చార్జి యంపీడీవోగా పనిచేస్తున్న జి.శ్రీనివాసరావు నుంచి ఆమె పూర్తి బాధ్యతలు స్వీకరించారు.

# ఆక్వా సాగుకు విస్తరణ పెంపుపై కలెక్టర్ ఆమోదం



సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లాలో స్థిరమైన ఆక్వాకల్చర్ ను ప్రోత్సహించడానికి విస్తీర్ణం పెంచడానికి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆమోదం తెలిపారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో ఆక్వా ఉత్పత్తుల సాగు పెంచడానికి అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ మత్స్యశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 17603.80 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్ సాగు జరుగుతుందని మత్య శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో ప్రస్తుతం ఆక్వా జోన్ కానీ ప్రాంతాల కింద వర్గీకరించబడిన కొన్ని అర్హత కలిగిన ఆక్వా కల్చర్ ప్రాంతాలను పునః సర్వే నిర్వహించడానికి ప్రభుత్వం సూచనలు మార్గదర్శకాలు జారీ చేసిందని,ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో ఆక్వా కల్చర్ విస్తీర్ణం కు పునః సర్వే నిర్వహించడం జరిగిందని మత్స్య శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. మత్స్యశాఖ అధికారులు నిర్వహించిన సర్వే వివరాల పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లాలో 3067.16 ఎకరాలలో ఆక్వా కల్చర్ విస్తరింప చేయడానికి అనుకూలంగా ఉందని, అదేవిధంగా భవిష్యత్తు తరాలలో ఆక్వాకల్చర్ ను విస్తరింప చేయడానికి 3361.14 ఎకరాల భూమి అణువుగా ఉందని మత్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఆక్వాకల్చర్ విస్తీర్ణతకు అనువైన భూమి విషయమై జిల్లా కలెక్టర్ మత్స్యశాఖ అధికారులను, ఆయా మండల తహసిల్దార్ లను ఆరా తీశారు. ఆక్వాకల్చర్ సాగుకు అనువైన భూమి పూర్తిగా రైతు వారి పట్టా భూమిగా గుర్తించినట్లు వారు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఆక్వా జోనేషన్ వలన సారవంతమైన వ్యవసాయ భూములను అనధికారికంగా ఆక్వా కల్చర్ గా మార్చడానికి నియంత్రించడం, నిషేధించడం జరుగుతుందని, స్థిరమైన ఆక్వాకల్చర్ ను ప్రోత్సహించడం జరుగుతుందని అధికారులు వివరించారు. మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ నాయక్, ఉప సంచాలకులు గాలి దేముడు, చీరాల సహాయ సంచాలకులు కృష్ణ కిషోర్, నిజాంపట్నం సహాయ సంచాలకులు సైదా నాయక్, ఎఫ్టిఓ కిషోర్ రెడ్డి, ఆక్వా రైతులు, సాంకేతికలు వీక్షణ సమావేశం ద్వారా జిల్లా స్థాయి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంలో బాపట్లకు రాష్ట్రంలో అగ్రస్థానం






సూర్యా ప్రతినిధి బాపట్ల: పారిశుద్ధ్య కార్యక్రమాలలో బాపట్ల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందు వరుసలో నిలిచిందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. పారిశుధ్యంపై ప్రణాళిక, కార్యాచరణ (ఎస్ ఏ ఎస్ ఏ ఏ) నివేదికలో బాపట్ల 79 శాతం సాధించిందని ముఖ్య కార్యదర్శి తెలిపారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ ఇది బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం, సిబ్బంది, ప్రజల సమష్టి కృషి ఫలితం. గ్రామ స్థాయి నుంచి ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ స్థాయికి వచ్చామని అన్నారు జిల్లా పురపాలక అధికారులకు అభినందన తెలిపి పారిశుద్ధ్యంపై మరింత దృష్టి పెట్టాలని. ప్రజల్లో అవగాహన పెంచాలని సాధించిన స్థాయిని నిలబెట్టుకుని, ఇంకో మెట్టు పైకి వెళ్లాలి అని సూచించారు. జిల్లాలో నూరు శాతం స్వచ్ఛ బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కోరారు. జిల్లాలో తడి-పొడి చెత్తను వేరు చేయడం, చెత్త సేకరణ, మురుగు నీటి నిర్వహణ వంటి అంశాల్లో పురోగతి కనిపిస్తోంది. ఇక పూర్తి స్థాయిలో నూటికి నూరు శాతం స్వచ్ఛత వైపు అధికారులు అడుగులు వేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరండి: తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: అనంతపురం పట్టణం లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఈ నెల 20న ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క మొదటి జనరల్ బాడి మీటింగ్, నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి జనరల్ బాడి సభ్యులతో పాటు మాజీ సైనికులందరూ తరలిరావాలని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపు నిచ్చారు. బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని బాపట్ల మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన మాజీ సైనికుల సమావేశం లో తాండ్ర మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకారం తో పాటు, మాజీ సైనికుల సంక్షేమం కోసం భవిష్యత్తు ప్రణాళికపై చర్చలు జరిపి, కార్యాచరణ ప్రకటన ఉంటుంది అని తెలియ జేశారు. మాజీ సైనికులకు ల్యాండ్ ఆలోట్ మెంట్ విషయమై రిటైర్మెంట్ తర్వాత మూడు సంవత్సరాల లోపులోనే అప్లై చేసుకునే విధానానికి స్వస్తి పలకాలని, మాజీ సైనికుడు తన జీవిత కాలంలో ఎప్పుడైనా ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి వెసులుబాటు కల్పించాలి అని రాష్ట్ర కమిటి, ప్రభుత్వ పెద్దలు అయినటు వంటి ముఖ్యమంత్రి కి, ప్రిన్సిపల్ సెక్రెటరీకి, సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కి పంపిన లెటర్ కు మద్దతుగా ప్రతి అసోసియేషన్ నుండి లెటర్ లు రాష్ట్ర కమిటీకి అందించాలి అని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు, షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలపై మార్గదర్శకులకు సమావేశం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో బంగారు కుటుంబాలపై మార్గదర్శకులకు సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో గుర్తించిన పేదలను మార్గదర్శకులు ద్వారా ఉన్నతులుగా చేసేందుకు ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి ఐనంపూడి శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ రమేష్, డిటి శ్రీదేవి ,సూపర్టెండెంట్ రజని,ఏ ఓ సుమంత్ కుమార్,ఏ పి ఓ శ్యామ్ పాల్గొన్నారు




## నకిలీ రబ్బరు స్టాంప్ నిందితులు అరెస్ట్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జరుగుమల్లి ఎస్సై బి.మహేంద్ర మధ్యవర్తుల సమక్షంలో కామేపల్లి గ్రామంలోని నాలుగు రోడ్ల కూడా వద్ద నకిలీ రవ్వలు స్టాంపులు తయారుచేసి వాటి ద్వారా తప్పుడు ధృవీకరణ పత్రాలు తయారుచేసిన 286 గజాల ప్రభుత్వ స్థలమును రిజిస్ట్రేషన్ చేయించుకున్న నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్టు ఎస్సై బి.మహేంద్ర పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ స్టాంపు తయారుచేసిన నలుగురు ముద్దాయిలు చింతకుంట అంకయ్య ఎన్ఎన్ కండ్రిక, జరుగుమల్లి మండలం గౌడ పేరు రవికుమార్, పొన్నలూరు మండలం ఏ.ఇమ్మానియేల్, వివిపాలెం మండలం తాడిపత్రి అశోక్ వలేటివారిపాలెం మండలం గ్రామానికి చెందిన ముద్దాయిలని గుర్తించినట్టు ఎస్సై తెలిపారు. వీరికి అరెస్ట్ గల కారణాలు ఏమిటి అనగా జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలోని నాలుగు రోడ్ల కూడా వద్ద నగరి రబ్బర్ స్టాంపులు తయారు చేసి వాటి ద్వారా తప్పుడు ధీకరణ పత్రం తయారు చేసి కారుకులు వీళ్ళని అరెస్ట్ చేసినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ విచారణలో కామేపల్లి గ్రామంలో నాలుగు రోడ్లు కూడా వద్ద ఉన్న నగరి రబ్బరు స్టాంపులు తయారు చేసిన ఈ నలుగులను ముద్దాయిలుగా గుర్తించి వాళ్ళని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తున్నట్టు ఎస్సై బి.మహేంద్ర విలేకరులకు సమావేశంలో తెలిపారు.

## షాదీఖానా నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి: సయ్యద్ గౌస్ మోహిద్దీన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో పెండింగ్‌లో నున్న షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటేనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కోరారు. అనేక సంవంత్సరాలుగా ఈ షాదీ ఖానా పెండింగ్‌లో నుందని ఆయన తెలిపారు. 2024లో అన్నా రాంబాబు తన సొంత నిధులతో ఈ షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు ప్రయత్నించారని, కానీ సగం పూర్తయ్యేసరికి ఎన్నికల కోడ్ రావడంతో నాడు ఆ నిర్మాణం ఆగిపోయిందన్నారు. ఇపుడు కొత్త ప్రభుత్వం వచ్చినా షాదీ ఖానా నిర్మాణం మాత్రం ముందుకు కదల డం లేదన్నారు. మార్కాపురం పట్టణంలో మైనార్టీలు అధిక ంగా ఉన్నారని, షాదీ ఖానా నిర్మాణం పూర్తయితే వారికి ఇది ఎంతో కలిసివస్తుందని సయ్యద్ గౌస్ మోహీయుద్దీన్ తెలిపారు.

# ప్రభుత్వ వసతిగృహాల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష





సూర్య ప్రతినిధి బాపట్ల: వసతి గృహాల్లోని విద్యార్థుల చదువులు మెరుగుపడాలి, వారి సంక్షేమమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల సంక్షేమ ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై ఆ శాఖల జిల్లా అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదులు వేయాలని కలెక్టర్ చెప్పారు. వసతి గృహాలలోని విద్యార్థులను మీ సొంత పిల్లలుగా భావించాలన్నారు. వారి చదువుల కొరకు ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు వృధా కారాదన్నారు. వసతి గృహాలలో మంచిగా చదువుకోవడానికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థుల సంరక్షణ బాధ్యత వసతి గృహ సంక్షేమ అధికారులదేనన్నారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు, ఏబిసిడబ్ల్యూఓ లు ప్రతిరోజు ఒక వసతి గృహాన్ని,జిల్లా సంక్షేమశాఖల అధికారులు వారంలో మూడు వసతి గృహాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. 25 ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలోని 1,474 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. అలాగే జిల్లాలోని 10 ఎస్టీ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మొత్తం 779 మంది విద్యార్థులు ఉండగా, 27 బిసి వసతి గృహాలలో 827 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థుల హాజరు, ఎఫ్ ఆర్ ఎస్ వివరాలు ప్రతిరోజు కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. వసతి గృహాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను హెచ్ డబ్ల్యు ఓ లు, జిల్లా సంక్షేమ అధికారుల ఫోన్లకు అనుసంధానించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో అడ్మిషన్లు పెరగడానికి వారం రోజులపాటు గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భావితరాల కొరకు వసతి గృహాలను సమర్థంగా నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. అధిక పోషక విలువలు ఉండేలా ప్రభుత్వమే మెనూ జారీ చేసిందన్నారు. ఆ ప్రకారమే నాణ్యమైన భోజనం, అల్పాహారం విద్యార్థులకు అందించాలన్నారు. నాణ్యత లోపిస్తే విద్యార్థులు రోగాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం కలుషితం గాకుండా చూసుకోవాలన్నారు. భోజనం తయారీలో నాణ్యత లోపించినా, నిర్లిప్తంగా వ్యవహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాలుగో తరగతి ఉద్యోగుల పనితీరు సరిగా లేకపోతే తక్షణమే నివేదిక పంపాలన్నారు. వసతి గృహాలలో పరిశుభ్రమైన తాగునీరు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వో ప్లాంట్లు చక్కగా వినియోగించుకోవాలన్నారు. వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పంచాయతీ అధికారులు చేపట్టాలన్నారు. వసతి గృహాలను నెలలో రెండు పర్యాయాలు వైద్యాధికారులు పరిశీలించాలన్నారు. అనుమతి లేకుండా విద్యార్థులను ఎట్టి పరిస్థితులలో బయటకు పంపరాదని హెచ్చరించారు. సచివాలయంలోని మహిళా పోలీస్ ప్రతిరోజు తమకు కేటాయించిన వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ఉండాలన్నారు. ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజాదిబోరా, బిసి సంక్షేమ అధికారిని శివలీల, ఎస్టి సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్ రావు, మహిళ, శిశు సంక్షేమశాఖ పిడి రాధా మాధవి,విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి సువార్త, సహాయ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 19 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం: కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కీలక ప్రకటన చేశారు. ఈ నెల 19 నుండి జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు విస్తృత ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ నెల19న బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో భారీ అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో 2000 మంది విద్యార్థులు, మరో 200 మంది అధికారులు, ప్రజలు పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేస్తారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల నుండి 10వ తరగతి ఆ పైబడిన 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు, క్యారీ బ్యాగులు, స్ట్రాలు వంటి వాటిపై పూర్తి నిషేధం విధించినట్లు కలెక్టర్ తెలియజేశారు. వ్యాపారులు, దుకాణదారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి అని ఆయన ఆదేశించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అమ్మినా, కొన్నా క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నిషేధం జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 25 మండలాల్లో పటిష్టంగా అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. ప్రజలు దీర్ఘకాలం ఉపయోగపడే వస్తువులను వాడాలని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పాడైన ప్లాస్టిక్‌ను సేకరించి రీసైకిల్ చేయాలని, తద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత వస్తువులను వినియోగించడాన్ని ప్రోత్సహించాలని, అందుకు అరటి నారు, జనపనార, బాదం ఆకులు, వస్త్రపు సంచులను వాడాలని సూచించారు. డ్వాక్రా మహిళలు, ఎస్.ఎస్.జి. సభ్యుల నుంచి ప్లాస్టిక్ రహిత వస్తువుల తయారీకి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమగ్ర నిషేధం ద్వారా బాపట్ల జిల్లాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించి, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా నారాయణస్వామి ఆరాధన మహోత్సవం







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు గురువారం స్వామివారి ఆరాధన మహోత్సవం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆరాధన దేవస్థానం ఆవ రణ పూలమాలలు పచ్చని తోరణాలతో అలంకర ణచేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి విగ్రహానికి పంచామృత పంచగవ్య అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ అధ్వర్యంలో అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరణ చేసిన కళామండపం నందు స్వామివారికి కళశ ప్రతిష్ఠ చేసి ఉభయదాతలచే వేదపండితులు వివిధ హెూమ పూజలు నిర్వహించి అనంతరం మేళతాళాలు భక్తులతో కలిసి దేవస్థానం నందు ప్రదక్షిణలు చేసి స్వామివారికి పూజలుచేసి ఘనంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహానైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో మండలంలోని నల్లమడుగుల ఎంపిటిసి ముదుమాల రాములమ్మ నారాయణరెడ్డి కుటుంబ సభ్యుల అధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి ఆరాధన మహోత్సవం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొనడంతో దేవస్థానం పరిసరాలు భక్త జనసందడి నెలకొన్నది. భక్తులకు ఇబ్బందులు లేకుండా దేవస్థానం సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ఇఓ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్ర సాద్, ఉభయదాతలు, జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, నన్నసాని ప్రసాద్ దంపతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## కోటిరెడ్డికి అండగా టీడీపీ

పామూరు, మేజర్‌న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డిని గురువారం పట్టణంలో ఆయన నివాసంలో కనిగిరి శాసనసభ సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పరామర్శించారు. ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కోటిరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీకి వందనీయ సేవలందించిన నాయకుల్ని మేం ఎన్నటికీ మరచిపోం అన్నారు. కోటిరెడ్డి మేమందరికి ప్రేరణ ఆయన త్వరగా కోలుకోవాలని పార్టీ తరఫున నా తరఫున కోరుకుంటున్నాను అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, మెడబలిమి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లా వెంకయ్య కాలనీలో గృహాలుపై తహసీల్దార్ విచారణ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకొని క్రమబద్ధీకరణ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న గృహాలను తహసీల్దార్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్దేశించిన అనుమతుల ప్రకారం విచారణ చేపడుతున్నామని బాపట్ల తహసిల్దార్ సలీమా అన్నారు. బాపట్ల మండలం వెదుళ్లపల్లి గ్రామంలోని కొల్లా వెంకయ్య కాలనీలో ప్రభుత్వ భూమిలో గృహాలు నిర్మించుకున్న స్థానికులను తహసిల్దార్ వారి సిబ్బందితో కలిసి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవో ఎంఎస్ 30 ప్రకారం 2019 కి ముందు ప్రభుత్వ భూమి లో నివాసం ఏర్పాటు చేసుకుని కరెంట్ మీటర్ బిల్, నివాసం పన్ను కలిగిన పత్రాలు ఉన్నా వారు గృహాల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న వారి గృహాలను విచారించి తెల్ల రేషన్ కార్డుదారులకు 150 గజాల లోపు ప్రభుత్వ భూమిలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి ఉచితంగా పట్టా అందజేస్తామన్నారు.150 గజాల నుండి 300 గజాల లోపు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నివాసాన్ని ఏర్పాటు చేసుకొని ఉంటే ప్రభుత్వ నిర్దేశించిన స్థలం రేటులో 15 శాతం ప్రభుత్వానికి చెల్లిస్తే వారికి ప్రభుత్వం పట్టాలు ఇస్తుందన్ని తెలియజేశారు.

## హనుమంతునిపాడులో సర్వసభ్య సమావేశం




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని ఎంపీటీసీలకు, సర్పంచులకు తప్పకుండా తెలియజేయాలని అన్నారు గ్రామాల్లోని పాఠశాలలను విలీనం చేసి పేద ప్రజలకు విద్యను దూరం చేస్తున్నారని ఎంపీటీసీలు సర్పంచులు విద్యాశాఖ అధికారిని అడిగారు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రజా ప్రతినిధులమైన మాకు సమాచారం అందజేయాలని లేనియెడల కలెక్టర్ దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని సాగర్ నీరు పది రోజులకు ఒకసారి కూడా ఇవ్వడం లేదని వైస్ ఎంపీపీ కోదమల బెంజిమెన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బ రాయుడు,ఎమ్మార్వో నాగుల్ మీరా, ఎలక్ట్రికల్ ఏఈ మణికంఠ, విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు,రమణయ్య, ఆర్డబ్ల్యూస్ అధికారి శ్రీకాంత్, వెలుగు ఏపిఎం రజనీకుమారి, ఉపాధి హామీ ఎపిఓ వినయ్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ, వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దచెరువు రిజర్వాయర్‌ను పూర్తి చేసి నీరు అందించాలి



-జగన్ ఆశయాన్ని నీరు కార్చడం సరైన పద్ధతి కాదు
-ప్రాజెక్టు పూర్తి చేసేంతవరకు పోరాడుతాం
-రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల

పొదిలి, మేజర్ న్యూస్: పెద్ద చెరువు రిజర్వాయర్ ను పూర్తిచేసి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల పేర్కొన్నారు. గురువారం స్థానిక పెద్ద చెరువు ప్రాంతాన్ని ఆమె వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఎంతో ఉన్నత ఆశయంతో అప్పటి మార్కాపురం శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. సుమారు 750 ఎకరాలలో 0.2 టీఎంసీ నీటిని అందించాలని రూ.53కోట్ల వ్యయంతో రిజర్వాయర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే చుట్టుపక్క గ్రామాలకు నీటి సమస్య తీరుతుందని ప్రజలు ఆశపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అక్కడి శిలాఫలకాన్ని కూడా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం ఈ ప్రాంతం డంపింగ్ యార్డ్ గా మారిందని, ఆ ప్రాంతంలో మున్సిపల్ అధికారులే చెత్తను డంపింగ్ చేస్తున్నారని విషయం తెలుసుకుని ఆమె ఆవేదనకు గురయ్యానన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పెద్దచెరువును సమర్ స్టోరేజ్ ట్యాంక్‌గా మార్చి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని లేకుంటే భవిష్యత్తులో జిల్లా వైకాపా ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, రీజనల్ కన్వీనర్ కాము నూరి నాగేశ్వరరావు, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇంచార్జి అన్నా వెంకట రాంబాబుల సహకారంతో ప్రాజెక్టు పూర్తి అయ్యేంతవరకు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి రమణా రెడ్డి, వైకాపా పట్టణ కన్వీనర్ సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు గుజ్జుల రమణారెడ్డి, వై వెంకటేశ్వర్లు,జి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ దోర్నాల చిన్న నారాయణరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, గుంటూరి పిచ్చిరెడ్డి, ముల్లా జాకీర్, మ్మాజీ వైట్కకాపా కన్వీనర్ షేక్ రబ్బానీ భాషా తదితరులు పాల్గొన్నారు.

# క్విస్‌లో లేటరల్ ఎంట్రీ విద్యార్థులకు ఓరియంటేషన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో లేటరల్ ఎంట్రీ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (స్వాగత కార్యక్రమం) గురువారం నిర్వహించారు. పాలిటెక్నిక్ పూర్తి చేసుకుని నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలోకి చేరే విద్యార్థులకు స్వాగతం చెప్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల ప్రాంగణంలోని రామానుజన్ సెమినార్ హాలులో ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ కాలేజి విధివిధానాలు, సిలబస్ తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమానికి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ.. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకోవడం సరైన నిర్ణయం అని అన్నారు. అనంతరం కాలేజి గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. కళాశాలలో జరిగే ప్రత్యేక తరగతుల గురించి, యాజమాన్యం విద్యార్థులకు అందిస్తున్న వివిధ కోర్సుల గురించి వివరించిన ఆయన వివిధ డిపార్ట్ మెంట్ల డీన్‌లు, హెచ్ వోడీలను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కళాశాల డీన్ అకడమిక్స్ డాక్టర్ మెహర్, కళాశాల నియమ నిబంధనలు, సిలబస్, పరీక్షల విధానం, హాజరు నిబంధనలు మొదలైన వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల రెండో ఏడాది అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శేషారావు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా కళాశాల స్టూడెంట్స్ డీన్ డాక్టర్ జే. శ్రీనివాసరావు, ట్రైనింగ్ ప్లేస్ మెంట్స్ డీన్ డాక్టర్ జగదీశ్, క్వాలిటీ డీన్ డాక్టర్ వెంకట ప్రశాంత్, సీఎస్ సీడీఈ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్, కల్చరల్స్, ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కారంచేడు మృతవీరులను స్మరించుకుందాం

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఎల్బీజీ భవన్ నందు కారంచేడు మారణకాండ జరిగి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం సభ జరిగింది. ఈ సభకు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు అధ్యక్షత వహించి నడిపించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ మాట్లాడుతూ.. 1985 జూలై 17 కారంచేడు మాదిగలపై అగ్రకుల భూస్వాములు జరిపిన మారణకాండకు 40ఏళ్ళు పూర్తయిందని, కారంచేడు మారణకాండ నుండి ఏర్పడిన దళిత ఉద్యమం దేశవ్యాప్తంగా దళితుల ఆత్మగౌరవ పోరాటాలను నడిపిందని దళితులను ఐక్యం చేసి దళితుల జీవన విధానంలో, రాజకీయ ప్రాముఖ్యతను కారంచేడు ఉద్యమం మరింత పెంచిందని అన్నారు. కారంచేడు మారణకాండ నుండి దళిత ఉద్యమం అంబేద్కర్ ఎజెండాగా దళితుల ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలకు దిక్సూచిలా మారిందన్నారు. బాధితుల పక్షాన నికరంగా ఇటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా నిలబడి పోరాడటమే కారం చేయడం మృతవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని దానికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నిత్యం కట్టుబడి పని చేస్తా ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ బాధ్యులు గడ్డం సాల్మన్ దాసరి రక్షణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేద సన్నిధి వాస్తు జ్యోతిష్య పూజ పీఠం శివకృష్ణమాచార్యులకు సన్మానం

పొదిలి, మేజర్ న్యూస్: బ్రహ్మశ్రీ నూతక్కి శివ కృష్ణమాచార్యులు జ్యోతిష్య శాస్త్రంలో ఎం.ఏ పట్టా తీసుకున్న సందర్భంగా చీరాల పట్టణం కు చెందిన ఈశ్వర్ నారాయణ జ్యోతిష్య అకాడమీ రీసెర్చ్ సెంటర్ వారు ఆయనకు జ్యోతిష్య శిరోమణి బిరుదు ప్రదానం ఈ సందర్భంగా శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల, శ్రీ గాయత్రీ సమేత విశ్వకర్మ దేవాలయము నందు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు వినుకొండ శ్యామల మల్లికార్జున, ఉపాధ్యక్షులు ఆరికట్ల ప్రసాద్, కర్లా సుబ్బారావు, వడ్లమాని వీరనారాయణ, బాణాల కోటేశ్వరరావు, కొనక లమెట్ల గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు యద్దనపూడి వీర బ్రహ్మం, గుత్తికొండ కళ్యాణ్, మునగంటి రవి, సిద్ధారం శ్రీను, నెర్లిపూడి చంద్ర గోవిందయ్య, లక్ష్మీనారాయణ,కడియాల బాలబ్రహ్మం, గురిజేపల్లి వీరనారాయణ, ఎదురూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మానవతా సంస్థకు నూతన కమిటీ

దర్శి మేజర్‌న్యూస్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణంలో, గత సంవత్సరం మానవత స్వచ్ఛంద సేవాసంస్థను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.రామచంద్రారెడ్డి ఆధ్వర్యాన స్థాపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డి.వెంకటరెడ్డి అధ్యక్షతన, ముఖ్య అతిధులుగా సీహెచ్సీ మెడికల్ అధికారి సుమన్,యం. ఈ.ఓలు రఘురామయ్య, రమాదేవి, ఆ సంస్థ జల్లా పరిశీలకులు యల్లమందారెడ్డి సంస్థనుద్దేశించి ప్రసంగించారు. నూతన కార్యవర్గ సభ్యులచే సంస్థ పరిశీలకులు యల్లమందారెడ్డి అందరిచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముందుగా నటరాజ నృత్యకళా నిలయం వారిచే చిన్నారులచే సనాతన సాంప్రదాయాలను గౌరవిస్తూ కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి అందరినీ అలరించారు. నూతన కమిటీలో చైర్మన్ దేవతి ప్రసాదు, కో చైర్మన్ వాకా జనార్ధన్ రెడ్డి, కన్వీనర్ దనిరెడ్డి వెంకటరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చీదెళ్ళ బసవయ్య, మానవత సంస్థ ప్రకాశం జిల్లా డైరెక్టర్ గా కప్పురం శ్రీనివాసరెడ్డి ఎన్నుకున్నారు. సహాధ్యక్షులు అడపాల గణేష్, ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి వేణు,కోశాధికారి చింతా తిరుపతిరెడ్డి వున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాజేశ్వర్ రెడ్డి, ఈసీ మెంబర్లుగా కార్యవర్గ మస్తాన్,ఎన్వీ సుబ్బారెడ్డి, జే.సుశీలమ్మ, రోషారావు, వాసుదేవరెడ్డి, అన్నవరపు వెంకటేశ్వర్లు, మస్తాన్‌నాయక్, మోషే, శేషారావు, ఎసెన్స్ సుబ్బారావు, జైహింద్ రెడ్డి, లీగల్ అడ్వైజరీ కమిటీ చీఫ్ గడ్డి శ్రీనివాసులు, మీడియా ప్రతినిధుల సంఘం తరుపున ఆర్.రామకోటిరెడ్డి లు ఉన్నారు.

## హామీలు అమలు చేయకుండా భారాలు మోపటం మంచిది కాదు

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

దర్శి మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల నాడు ప్రజలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలన్నీ వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం సుందరయ్య భవన్‌లో సిపిఎం మండల కమిటీ సమావేశం ఉప్పు నారాయణ అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలో కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ప్రయాణం ప్రజల వైపా... కార్పొరేట్లవైపా అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే సంక్షేమ పథకాలు రెట్టింపుగా అమలు చేస్తామని, సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ళు అని చెప్పిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఎన్నికలనాటి హామీలు ఒకటి రెండు తప్ప మిగిలినవి అమలు చేయకుండానే సంబరాలు జరుపుకోవటం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు మాట్లాడుతూ కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే నియోజకవర్గం లోని దొనకొండ కారిడార్ లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్న మాట ఏడాది గడిచినా అమలు లోకి రాలేదని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సందు వెంకటేశ్వర రావు, నాయకులు యస్. కె. కాలే భాషా, సి.హెచ్.ఆదినారాయణ, రమాదేవి, టి లక్ష్మి, పి. పుల్లయ్య, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం అభివృద్ధికి దాతలు సహకరించాలి



దర్శి,మేజర్‌న్యూస్: దర్శి గ్రంథాలయం అభివృద్ధికి దాతల సహకరించాలని గ్రంథ పాలకురాలు విజయ కుమారి కోరారు. నీట్‌కు సంబంధించిన ఫిజిక్స్ కెమిస్ట్రీ బుక్స్ బయాలజీకి సంబంధించిన 5000 రూపాయల విలువ గల పుస్తకములు మా రెడ్డి లావణ్య దర్శి ఈస్ట్ స్కూల్ టీచర్ గ్రంథాలయమునకు ఉచితముగా అంద చేశారు. విజ్ఞాన భాండాగారం గ్రంథాలయమని దాతలు గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఉపాధ్యాయురాలు లావణ్‌ను పలువురు అభినందించారు.

## 22 నుంచి అధునాతన తపాలా సేవలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: వినియోగదారులు ఇంటి నుంచే సేవల్ని పొందేలా ఈనెల 22వ తేదీ నుంచి అధునాతన తపాలా సాంకేతికత విధానాన్ని అమలు చేయనున్నట్లు తపాలాశాఖ ప్రకాశం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ మొహమ్మద్ జాఫర్ సాధిక్ తెలిపారు. సేవల్లో సామర్థ్యం పెంపు, చరవాణి ద్వారా ఆర్థిక, భీమా, బ్యాంకింగ్ ఇతర లావాదేవీల నిర్వహణతో పాటు మెరుగైన ట్రాకింగ్‌తో వినియోగదారులకు సేవల్ని అందించడం నూతన సేవల ఉద్దేశం అన్నారు. ప్రకాశం డివిజన్ పరిధిలోని 452 తపాలా కార్యాలయాల్లో ఈ విధానం అమలవుతుందని తెలిపారు. నూతన సంస్కరణలో భాగంగా ఈ నెల 19 నుండి 21 వ తేదీ వరకు తపాలా కార్యాలయాల్లో సేవల్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 22వ తేది నుండి తపాలా కార్యాలయాల్లో సేవలు పునః ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.